

తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ఆదివారం 13-04-2025 | పేజీ :-20

- నిధుల సేకరణలో వెనకబడుతున్న వైనం
- గతసారితో పోలిస్తే వసూళ్లలో వెనకబాటు
- జంట జిల్లాల పరిధిలో 2942.40కోట్లు టార్గెట్
- ఫిబ్రవరి వరకు రూ.2668.35 కోట్లు వసూలు
- ఇంకా రూ.274.05 కోట్లు వెనకబడ్డ జంట జిల్లాలు
- ఒకప్పుడు టార్గెట్ పూర్తి చేయడంలో ముందు వరస

# మిగిలింది కొన్ని రోజులే



రవాణా శాఖకు దెబ్బ మీద దెబ్బ

రవాణా శాఖ పురిటి నొప్పులతో బాధపడుతోంది.. టార్గెట్‌ను పూర్తి చేయడంలో రెండు అడుగులు ముందుకు నాలుగు అడుగులు వెనక్కిగా మారింది. ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో ఇంకా పూర్తి స్థాయిలో నిధులు సేకరించలేదు..గతంలో నెలరోజుల ముందే టార్గెట్ పూర్తి చేసి రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలబడిన పరిస్థితులు.. కానీ నేడు చివరి వరకు కూడా నిధుల కోసం వేట కొనసాగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు కేవలం కొన్ని రోజులే మిగిలాయి.. ఇందులో వందల కోట్లు సేకరించాల్సి ఉంది.. రవాణా శాఖకు దండిగా ఆదాయం సమకూర్చిపెట్టే జిల్లాలుగా పేరున్న రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలు ఈ సారి టార్గెట్ పూర్తి చేసే అవకాశాలు కనిపించడం లేదు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2942.40కోట్లు టార్గెట్ కాగా ఫిబ్రవరి నెలాఖరు వరకు రూ. 2668.35 కోట్ల ఆదాయం మాత్రమే సమకూర్చుకున్నారు...

మిగతా 2లో

ప్రజా జ్యోతి
రంగారెడ్డి జిల్లా

## వైభవంగా శనేశ్వర స్వామి పూజలు

- వైభవంగా ఉమామహేశ్వర వ్రతం
- భక్తులకు అన్నప్రసాద పంపిణీ



2లో



2లో

## ఎస్.ఎల్.బిసి లో కొనసాగుతున్న సహాయక చర్యలు

## బీఆర్ఎస్ ఆవిర్భావ సభను జయప్రదం చేద్దాం

-మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



నాగర్ కర్నూల్, టౌన్ -ఏప్రిల్ 12

**ప్రజా జ్యోతి :** ఈ నెల 27న వరంగల్ ఎలుకతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సభను జయప్రదం చేద్దామని అందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి రావాలని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, మర్రి జనార్ధన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాటకులకు పిలుపునిచ్చారు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసారు.



## అలంపూర్ లో ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్

**అలంపూర్, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో ఈనెల 13,14 తేదీలలో ఓపెన్ కబడ్డీ గవర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జి.బాబు, డి.అజయ్ ఎస్.పరశు రాముడు, కే.ఎల్లన్న, బి.మద్దిలేటి, డి.దేవన్న శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అలంపూర్ పట్టణము సంతోష్ నగర్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ కొనసాగుతుందన్నారు. మొదటి బహుమతి కాంగ్రెస్ పార్టీ అలంపూర్ పట్టణ అధ్యక్షులు నవాబ్ ఆసిఫ్ ఖాన్ రూ.20,000, రెండవ బహుమతి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ఏ.జీ.జితేందర్ గౌడ్ రూ.15,000, మూడవ బహుమతి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ఉదయ్ కిరణ్ రూ.10,000, నాలుగో బహుమతి కాంగ్రెస్ నాయకులు దేవరపోగు శేఖర్, బోరవెల్లి సురేష్ రూ.5000 నగదు బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కబడ్డీ డ్రస్సు దాతలు కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్, పి ఈ టి బలగం నాగరాజు, డీజే దాతలు విశ్వనాథం, ఎరుకల విక్రమ్ సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రౌండ్ మెయింటెనెన్స్, లైటింగ్ బోర్డ్స్ పెద్దలు, నాయకులు క్రీడాకారులు ప్రతి ఒక్కరు కబడ్డీ టోర్నమెంట్ విజయవంతానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అలంపూర్ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కళాకారుల బృందముతో, ఆట పాటలతో అంబేద్కర్ విగ్రహం వరకు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. అక్కడి నుండి కబడ్డీ క్రీడా మైదానంలోకి వెళ్లి కబడ్డీ ఓపెన్ టోర్నమెంట్ క్రీడాకారుల ఆటలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. క్రీడల గురించి వక్తలచే ఉపన్యాసం ఉంటుందన్నారు. అలాగే అలంపూర్ లో ఉన్న ప్రతి ఒక్కరూ క్రీడాకారులను ప్రోత్సహించి కబడ్డీ టోర్నమెంట్ ను విజయవంతం చేయగలరని కోరారు.

## మిగిలింది కొన్ని రోజులే

ఎమ్మిచే రంగారెడ్డి బ్యూరో, ఆదాయం సమ కూర్చిపట్టుటలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాముని పదలో ఉంటయింది.. గత కొన్ని సంవత్స రాలుగా ఇక్కడి నుంటే ఎక్కువ ఆదాయం నమకూరుతోంది. కానీ ఈ సారి చశాత్రం ఇదాయ సేకరణలో వెనకబట్టారు. రవాణాశాఖ ఆయంపై రియల్ ప్రధానం కొట్టొహినట్లు తగిన సపథ్యంలో గాడికి పైగా ఆదాయం లైఫ్ బ్యాక్సుల ద్వారా సమకూరేది. 2021-2 గాను ఆచాయ సేకరణలో వెనకబడ్డాడు. ఆదాయ సేకరణలో ముందుండే ఇపబడి రంగారెడ్డి జిల్లాఈసాద్ మాత్రం వెనకబడింది. గత ఏడాది కేవలం తొమ్మిది మాసాల వ్యవధిలోనే చార్జబ్ పూర్తి చేసుకుంది. ఈ సారి మాడం రవాణాశాఖ అధికారులు వెనకబడ్డారు. భాహనాల కొనుగోలుతో 20 ఉమ్మడి రంగారెడ్డి జిల్లా విస్తరించిఉంది. అక్కడ. ఉపాన అవకాశాలు మెండుగా ఉండటంతో కూలీలను మొదలుకుని అటీ ఉద్యోగులు, వ్యాసా కొనుగోలు ద్వారా రవాణాశాలకు ఎక్కువ తోంది. కానీ 2001-3 ఆర్థిక సంవత్సరానికి గాను టార్గెట్ లో పూర్తి చేయడంలో వెనకబడ్డా జయుల ప్రభావం రానకకు తగ్గింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎక్కువ శాతం శ్రీపైనే బదాయుండి ఉన్నారు.

## ఎస్.ఎల్.బిసి లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**-కార్మికుల కోసం కొనసాగుతున్న ప్రయత్నాలు**

**-టర్నల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి**



**నాగర్ కర్నూల్, ఏప్రిల 12 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్.ఎల్.బి.సి సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు జరుగుతున్న సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు టర్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ తోలేటి తెలిపారు. సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రతి రోజూ సమీక్ష నిర్వహిస్తూ,చేపట్టవలసిన చర్యలపై,సహాయక చర్యలకు కావలసిన సామాగ్రిని,సిబ్బందిని సిద్ధం చేస్తూ,సహాయక చర్యలకు ఆటంకంగా వున్నా సమస్యలను అధిగమిస్తూ,వేగంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.ఫిబ్రవరి 22వ తేదీ నుండి టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక బృందాలు ప్రతి రోజూ సహాయక చర్యలు చేపడుతున్నారని,నిరంతరాయంగా మట్టి తవ్వకాలు జరిపి కన్వేయర్ బెల్టు ద్వారా మట్టిని టన్నెల్ బయటకు తరలింపు,టిబిఎం భాగాలను కటింగ్ చేస్తు లోకో ట్రైన్ ద్వారా టన్నేల్ బయటికి చేరవేస్తు, నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు.ప్రతి రోజూ మూడు షిఫ్టుల్లో సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటు సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశంలో,ఆర్మీ అధికారులు,జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,ప్రతినిధులు,ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా అధికారి,దక్షిణ మధ్య రైల్వే అధికారి పాల్గొన్నారు.

## వైభవంగా శనేశ్వర స్వామి పూజలు

**నాగర్ కర్నూల్, ( టౌన్ ) ఏప్రిల్ 12ప్రజా జ్యోతి :** బిజినపల్లి మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని శ్రీ నందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు శనివారం ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి వేద అర్చక బృందం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయంలో మొదటగా మహాగణపతి పూజ ప్రారంభించి,శ్రీ సార్ధ సప్త జేష్ట మాత సమేత శనేశ్వర స్వామి వారికి నువ్వుల నూనెతో ప్రత్యేక అభిషేక పూజలు,మహాన్యాస పూర్వక అష్టోత్తర సహిత అభిషేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చన, బలిహరణం, పూర్ణాహుతి కార్యక్రమాలు అత్యంత వైభవంగ వేద అర్చక బృందం వారిచే వేద మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఆలయ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రత్యేకంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి వ్రతంనిర్వహించడంతో సకల శుభాలు సిద్ధిస్తాయని అన్నారు.వ్రతం అనంతరం శాంతి హోమం బలిహరణ, పూర్ణాహుతి,సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి చుట్టూ బండ్లు ప్రదర్శన,ప్రత్యేక కార్యక్రమం జరగాయని



ఆయన తెలిపారు. పూజలలో పాల్గొన్న భక్తులకు మరియు స్వామివారిని సందర్శించిన భక్తులందరికీ మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్,పుల్లయ్య, ప్రభాకరచారి, కంచె రాజేష్, శ్రీకాంత్ రెడ్డి,అర్చకులు గవ్వమటం శాంతి కుమార్,ఉమ్మయ్య, మల్లికార్జున్,గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి,మహిళలు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## ఐఎన్టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షలలో ప్రథమ శ్రీ చైతన్య పాఠశాల బహుమతి కైవసం

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ తుది పరీక్షలలో మక్తల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల 6వ తరగతికి చెందిన విద్యార్థిని కావ్య శ్రీ ట్యాబ్ బహుమతి సాధించారని ఈ నేపథ్యంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మక్తల్ సీఐ రామ్లాల్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ చేతులమీదుగా ట్యాబ్ అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెలపాటి శ్రీధర్ గారు డైరెక్టర్ శ్రీవిద్య పాఠశాల విద్యార్థులను ఎంతో అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించడం ఒక శ్రీ చైతన్య పాఠశాలకే సాధ్యమని ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధించడంలో శ్రీ చైతన్య పాఠశాల కరికులం ఎంతో తోడ్పాటు అవుతుందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, అకాడమీ కోఆర్డినేటర్ రఘుబాబు, పాఠశాల డీన్ రఘు, ప్రైమరీ ఇంచార్జ్ జ్యోతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ అర్చన మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## జొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**సిర్గాపూర్ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో ఈరోజు యాసంగి జొన్న, వరి ధాన్యం సొసైటీ, ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ప్రారంభించిన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతుల పండించిన చివరి గింజల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏళ్ల వేళల అండగా ఉంటూ రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం అని మరియు పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని రైతులకు సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడంతో సన్న వడ్లను రైతులు పండించడానికి ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మనీష్ పాటిల్, యాదవ్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి, అగ్రికల్చర్ ఏఈఓ సమతా రెడ్డి రమేష్ చౌహాన్, సొసైటీ శ్రీకాంత్, రామ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, హాజీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న గుడి కి విరాళం అందజేత

### బీరప్ప గుడికి 51,000 విరాళం

### హనుమాన్ గుడికి 21,000 విరాళం

### మాజీ జెడ్పీటీసి పబ్బ మహేష్ గుప్త



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:** శివ్వంపేట మండలం లచ్చి రెడ్డి గూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప గుడి కి మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 51,000 వేల రూపాయిలు,అలాగే హనుమాన్ గుడికి ధ్వజ స్తంభానికి 21000 విరాళం అందజేశారు.అనంతరం పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు అయినా నా వంతు కృషి ఎల్లప్పుడు ఉంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వి.కుమార్,ఆర్,శ్రీకాంత్ రెడ్డి,బి.ఆంజనేయులు,యూ.రవి వి.ప్రశాంత్ రెడ్డి కృష్ణ,బి.ఆంజనేయులుయూ.ఆంజనేయులు, మల్లయ్య,కుమార్,జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రవి,రామ్ రెడ్డి,శివులు,తదితరులు పాల్గొన్నారు.

## జోడు లింగాల జోగినాథ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి





**అందోలు, (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లాలో ఎంతో ప్రాశస్త్యాంగించిన జోగిపేట జోడు లింగాల జోగినాథ స్వామిని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దర్శించుకున్నారు. గత పది రోజులుగా కొనసాగుతున్న జోగినాథ జాతర ముగింపు సందర్భంగా శనివారం ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ను ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తన అనుచరులతో కలిసి జోగినాథ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఎంతో విశిష్టత కలిగిన జోగినాథ ఆలయంలో జోడు లింగాల రూపంలో కొలువై ఉన్న ఆ జోగినాథుని దర్శించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. జాతర ఘనంగా జరగడం పట్ల నిర్వాహకుల కృషిని అభినందించారు. హనుమాన్ జయంతి సందర్భంగా జోగిపేట పట్టణంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి యాత్ర కొనసాగింపులో యువకుల్లో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఎమ్మెల్యే క్రాంతి వెంట వారి అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.క్రాంతి యాత్ర కొనసాగింపులో యువకుల్లో మరింత ఉత్సాహాన్ని రేకెత్తించారు. క్రాంతి వెంట వారి అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలో వరంగల్ ని విజయవంతం చేయాలి

### వాల్ రైటింగ్ పెయింటింగ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్12:** చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, శివ్వంపేట మండలం చిన్న గొట్టుముక్కల లో శివ్వంపేట మండల నాయకులు తో కలిసి వాల్ పెయింటింగ్ ను పరిశీలించారు,కుంచె పట్టి వాల్ పెయింటింగ్ వేశారు,అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 27న భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చలో వరంగల్ లో భాగంగా ఈరోజు చిన్నగొట్టిముక్కుల చౌరస్తా నుండి ఉసిరిక పల్లి చౌరస్తా వరకు వాల్ రైటింగ్ పెయింటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్,శివ్వంపేట మండల మాజీ ఉపాధ్యక్షులు వాకిటి హనుమంత్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, యాద గౌడ్,బిక్షపతి రెడ్డి,మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు శ్రీశైలం యాదవ్,బాబు రావు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి'శోభయాత్ర



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పట్టణ కేంద్రంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు.శనివారం రోజున హనుమాన్ జయంతి కావడం విశేషం.ఈ సందర్భంగా హిందూ బంధువులందరూ హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.ప్రధాన కూడలి వద్ద యువకులు ఆంజనేయ స్వామి వేషాధారణ ధరించి నృత్య ప్రదర్శన చేశారు.పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి మండల పరిధిలోని చింతకుంట జల హనుమాన్ ఆలయం వరకు బైక్ ర్యాలీతో శోభాయాత్ర విజయవంతం చేశారు.అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన వితరణలో పాల్గొన్నారు.


## కత్తితో 'తండ్రిని పొడిచిన తనయుడు..



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** కనిపించే ప్రత్యక్ష దైవాలే తల్లిదండ్రులు అని అంటారు పెద్దలు.అలాంటి వారిపై కడుపున పుట్టిన వారే కసాయి వారై ( ఎ ా ణ ా ల ు ) తీస్తున్నారు.తండ్రిని కత్తితో పొడిచి హతమార్చేందుకు యత్నించిన తనయుడిగా పేరుగాంచాడు ఓ వ్యక్తి.ఈ ఘటన మండల పరిధిలోని చిన్న చింతకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.స్థానికులు,గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చింతకుంట గ్రామానికి చెందిన వడ్ల నాగరాజు పట్టణంలోని టైలర్ షాప్'లో బట్టలు కుడుతూ జీవనం సాగిస్తున్నాడు.తండ్రి దశరథ(65)తో ఆస్తి పంపకం విషయంలో,భూమి తన పేరుపై పట్టా చేయించమంటూ తరచూ గొడవ పడేవాడు.ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని అదును చూసుకొని కత్తితో పొడిచి పారిపోయాడు.దీంతో నేలకొరిగిన దశరథను స్థానికులు గమనించి నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యులు పరీక్షించి శరీర భాగాలలో మూడు కత్తిపోట్లు లోతుగా దిగడంతో మెరుగైన చికిత్స నిమిత్తం నారాయణ ఆసుపత్రికి తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు.

# హైకోర్టు తీర్పును బేకాతర్ చేస్తున్న పిఏసిఎస్ పాలకవర్గం

కొల్చారం.( ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 12 : హైకోర్టు ఇచ్చిన న్యాయ తీర్పును బేకాతరు చేస్తున్న రాజకీయ నాయకులు అని పిఏసిఎస్ సీఈవో సత్యనారాయణరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు .రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు సైతం పట్టించుకోవడం లేదు అందుకు నిరసనగా పిఏసిఎస్ కార్యాలయం బయట మధ్యాహ్న భోజనం చేసి నిరసన ప్రదర్శించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ సత్యనారాయణరెడ్డి కి, సొసైటీ పాలకవర్గానికి గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతుంది. పాలకవర్గం ఖర్చు చేసిన నిధులకు సంబంధించి ఓచర్లు ఇవ్వాలని సీఈఓ అడగడంతో పాలకవర్గం ఆయనను ఎలాంటి నోటీసు లేకుండానే పక్కన పెట్టింది. అప్పటినుంచి ఆయన వెళ్లని కార్యాలయం లేదు... కలవని అధికారులు లేరు. అయినప్పటికీ న్యాయం జరగకపోవడంతో సీఈవో హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు జిల్లా కలెక్టర్ తో పాటు ఐదుగురు అధికారులకు నోటీసులు ఇస్తూ కారణం లేకుండా తొలగించడం ఏంటి. తక్షణమే విధుల్లోకి తీసుకొని, 44 నెలల పెండింగ్ జీతం చెల్లించాలని ఆదేశాలిచ్చారు. దీంతో గత సోమవారం జిల్లా సహకార శాఖ అధికారి కరుణాకర్ చిన్న గణ పూర్ సొసైటీ కి వచ్చి సత్యనారాయణ రెడ్డికి సీఈఓ గా బాధ్యతలు అప్పగించారు. మూడు రోజులపాటు సాఫీగా విధులు నిర్వహించిన సత్యనారాయణ రెడ్డికి శుక్రవారం చుక్కెదురైంది. కార్యాలయానికి వేసిన తాళం తీయకుండా, సిబ్బంది తాళంచెవి దగ్గర పెట్టుకొని వెళ్లాడు. కార్యాలయానికి వచ్చిన సత్యనారాయణ రెడ్డి మధ్యాహ్నం వరకు వేచి చూసిన ఎవరు రాకపోవడంతో సీఈఓ కార్యాలయం బయటనే మధ్యాహ్న భోజనం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని సీఈవో సత్యనారాయణరెడ్డి అధికారులను వేడు కుంటున్నారు.




## కడ్పల్ లబ్ధిదారుని ఇంట్లో ఎమ్మెల్యే భోజనం



సిర్గాపూర్ ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ సన్న బియ్యం వంట లబ్ధిదారు బుగడాల రాములు ఇంట్లో స్థాపన భోజనం చేశారు. ఈ మేరకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నిరుపేద కడుపునిండా భోజనం చేసేందుకుగాను రేషన్ షాప్ ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గ్రామ చూౖరస్థలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు నెరవేర్చలాన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు సిర్గాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మనీష్ పాటిల్, ఖేడ్ ఎంపీపీ రమేష్ చౌహన్, యాదవ్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడు చికిత్స పొందుతు మృతి

కొల్చారం ( ప్రజాజ్యోతి) ఏప్రిల్ 12: ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురైన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలో నీ రంగంపేట గ్రామానికి చెందిన హొసన్న గారి రంజిత్ కుమార్ 20 బైక్ మెకానిక్ తేదీ 06.04.2025 నాడు మధ్య రాత్రి రెండు గంటల సమయంలో తన యొక్క మోటార్ సైకిల్ నెంబర్ %ూ 07 జ్% 7220 పల్సర్ బండి పై కోనాపూర్ నుండి రంగంపేటకు వస్తుండగా మార్గమధ్యంలో బోయిన సిద్దయ్య వ్యవసాయ భూమి పక్కన గల రోడ్డు మూల మలుపు వద్దకు రాగానే మోటార్ సైకిల్ నడుపుతున్న రంజిత్ కుమార్ తన మోటార్ సైకిల్ ని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వస్తుండగా మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కనే గల కరెంటు స్తంభానికి ఢీ కొట్టింది దీంతో రంజిత్ కుమార్ వ్యవసాయ భూమి నందు పడిపోగా రంజిత్ కుమార్ కు తలపై ముఖంపై ఎడమ కన్ను బొమ్మపై బలమైన గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తము 108 అంబులెన్స్ లో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ సలహా మేరకు మెరుగైన చికిత్స గురించి సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోగా తదుపరి అక్కడి నుండి సంగారెడ్డి లోని బాలాజీ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొని పోయి అడ్మిషన్ చేసినారు తదుపరి సంగారెడ్డి నుంచి తేదీ 10.04.2025 నాడు రాత్రి 12:50 గంటల సమయంలో గాంధీ ఆసుపత్రి నందు అడ్మిషన్ చేయగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం తేదీ 11.04.2025 నాడు సాయంత్రం సమయంలో మరణించినాడు మృతుడి తండ్రి హొసన్న గారి యాదయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు .



# అమ్మ మమ్మల్ని చల్లంగా చూడమ్మా

### గ్రామ దేవతలకు బోనాల సమర్పణ

కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 12 : అమ్మ మమ్మల్ని చల్లంగా చూడమ్మా గ్రామదేవతలకు బోనాలు సమర్పించిన ముదిరాజ్ సంఘ సభ్యులు. మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నాడు నల్ల పోచమ్మ ,ముత్యాలమ్మ, దేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవార్లకు సమర్పించారు. ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రతి ఇంటి నుండి బోనాలను అలంకరించి భాజా భజంత్రీలతో శివసత్తుల నృత్యాలతో పోతురాజుల గావు కేకలతో గ్రామ కూడళ్లలో ఊరేగింపు నిర్వహించి నల్ల పోచమ్మ, ముత్యాలమ్మ, ఆలయాల వరకు చేరుకొని అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మాజీ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు, మాజీ ఎంపిటిసి సభ్యులు సాయిని భాగ్యలక్ష్మి సిద్ధిరాములు, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్, ముదిరాజ్ సంఘ సభ్యులు పులబోయిన నర్సింలు, పులబోయిన దుర్గేష్, యాదగిరి, సేవకులు, శివ, శ్రవణ్, కిష్టయ్య, మహిళలు గ్రామస్తులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# కడ్పల్ లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

సిర్గాపూర్ ఏప్రిల్ 12( ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో 12వ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కడ్పల్ గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామ హనుమాన్ మందిరం వద్ద గ్రామ పురోహితులు, అర్చకులు ఆలయంలో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఆలయం వద్ద స్వామి వ్రతాలు నిర్వహించి తీర్థ ప్రసాదం పుచ్చుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద ఎత్తులో పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 12:** హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొల్చారంలో గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ ఇంటి వద్ద ఉన్న హనుమాన్ దేవాలయం నుండి బస్టాండ్ హనుమాన్ దేవాలయం వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బొడ్రాయి వద్ద జెండా ఆవిష్కరించారు. హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయ స్వామికి సింధూర లేపనం గావించారు. పురోహితులు కృష్ణ శర్మ మంత్రోచ్ఛారణలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు యువకులు హనుమాన్ దేవాలయంలో కూర్చొని భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామిని తలుచుకుంటూ హనుమాన్ చాలీసా చదివి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), రాజిరెడ్డి, పాండురంగ చారి, ముత్యం రఘు, తమ్మలి సంతోష్, భాస్కర్, సాకేత్, సాయికుమార్, సంజీవరావు, బొజ్జ వెంకటరమణ, సంతోష్, ఆకుల సిద్ధిరాములు, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీధర్, అశోక్, తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే



**తాండూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా అంగరంగ వైభవంగా నిర్వహించిన శోభయాత్రలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభయాత్రలో భాగంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్వామివారి పల్లకిని భుజాలపై మోసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు ఊరేగింపు సభలు మతాలకు అతీతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. శోభయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడ హనుమాన్ జయంతి శు భాకాంక్షలు చెప్పారు. జిల్లాలోనే అత్యంత వైభవోవంగ ఈ శో భ యాత్ర కొనసాగిందని గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన సిసిఐ కంపెనీ సియండి

**-కార్మికులకు సకాలంలో న్యాయం చేయండి**

**-సిసిఐ సీఎండీని కోరిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో గల సిసిఐ సిమెంట్ ఫ్యాక్టరీ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ (సియండి ) సంజయ్ బంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పారు. శనివారం రోజు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటనలో భాగంగా తాండూరు జిల్లా ఆసుపత్రిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేను సిసిఐ కంపెనీ సీఎండి సంజయ్ బంగా స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా సీసీఐ కంపెనీలో జరుగుతున్న కొన్ని కార్యక్రమాలను కంపెనీ సీఎండీ సంజయ్ బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వివరించారు, అనంతరం ఎమ్మెల్యే స్పందిస్తూ కార్మికుల సమస్యలలో భాగంగా పలు సూచనలు చేశారు. కార్మికులకు రావలసిన ఎఫ్ టీసీ తోపాటు కొంతమంది కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ఇతర అలవెన్స్ లు ఏవి కూడ అందడం లేదని తక్షణమే కంపెనీలో పనిచేసే ప్రతి కార్మికుడికి వర్తింపజేసేలాగా చర్యలు తీసుకోవాలని కంపెనీ సీఎండీ సంజయ్ బంగా ను కోరారు. అదేవిదంగా కొంత మంది కార్మికులు వయసు రిత్యా రిటైర్మెంట్ వాళ్లకు రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ కూడ రిటైర్మెంట్ రోజునే అందేలాగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సిసిఐ సిఎండి, జిఎం లకు సూచన చేశారు, కరణ్ కోట్ గ్రామ అవసరాల విషయమై సిసిఐ సిఎండిని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కరణ్ కోట్ గ్రామ నాయకులు మెమరాండం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మాజీ ఎంపీపీ శరణు బసప్ప , మాజీ ఎంపిటిసి రాజ్ కుమార్, నాయకులు భరత్ కిషోర్, తాండూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు టి సుధాకర్, సిసిఐ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ప్రాణ ప్రతిష్టలో మాజీ ఎంపీ బీబీ పాటిల్ ప్రత్యేక పూజలు



**అందోలు, (ప్రజాజ్యోతి):** నియోజకవర్గ పరిధిలోని రేగోడు మండలంలో జరిగిన హనుమాన్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ తన అనుచరులతో కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బీబీ పాటిల్ ను శాలువాతో సత్కరించారు. అనంతరం పాటిల్ కార్యక్రమ నిర్వాహకులతో సంభాషిస్తూ ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఎంతో విశిష్టమైన ఈ హనుమాన్ జయంతి సందర్భంగా ప్రాణ ప్రతిష్టలో తాను స్వయంగా పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. చిరంజీవి హనుమాన్ మహారాజ్ సర్వశక్తి విధాత అని, అత్యంత బలశాలి అయిన హనుమాన్ మహారాజ్ అందరికీ ప్రతి పనిలో జయాలు కలుగజేయాలని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ తో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు జగదీశ్వర్ పాటిల్, వట్పల్లి మండల అధ్యక్షుడు అశోక్ కుమార్, నాయకులు కొషిగ శంకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, రేగోడు మండల అధ్యక్షులు సంగమేశ్వర్, మాజీ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**-హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి**

**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి:-** తాండూరు పట్టణంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవంలో భాగంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలు దేవాలయాలలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో నిర్వహించనున్న శోభయాత్రలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శోభ యాత్రలో పాల్గొని ప్రతి ఒక్కరు కూడా భక్తితో స్వామివారి కృపతో సంతోషంగా యాత్రను కొనసాగిందామని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహించే బందోబస్తు కు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నాం



## లోకా మసంద్ పల్లకి మోస్తూ గోకుల్ నగర్ కు పాదయాత్రగా భక్తులు బయలుదేరారు

**బొంరాస్ పెట్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి:** బొంరాస్ పెట్ మండల పరిధిలోని బాపల్లి తండకు చెందిన యువకులు శనివారం రోజు లోకా మసంద్ మహారాజ్ పల్లకి మోస్తూ పాదయాత్రగా కొత్తపల్లి మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో గిరిజన ఆరాధ్యదయమైనటువంటి గోకుల్ నగర్ గా పిలువబడే దేవాలయం కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ జాతరకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు.

## ఘనంగా అంబా భవనీ మాత
# జాతర ఉత్సవాలు



**బషీరాబాద్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం దామర్ చేడ్ గ్రామంలో ఘనంగా 51వ అంబా భవనీ మాత జాతర ఉత్సవాలు పీఠాధిపతి శ్రీ శంకరా స్వామీజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు రోజులు జరిగిన జాతర భక్తిశ్రద్ధలతో వివిధ డిస్ట్రిక్ల నుంచి వచ్చిన ఆధ్యాత్మిక గురువులు, భక్తులు గ్రామస్తులు భజనలతో ఆలయమంతా మారుమొగడం జరిగింది.పల్లకి సేవ, అమ్మవారికి అభిషేకాలు గంగా స్నానం, గ్రామస్తులు డపులు ఊరేగింపుతో బోనాలతో మహిళలు దేవాలయానికి చేరుకొని గుడీ చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం తో పూజించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. వచ్చిన భక్తులకు ఆధ్యాత్మిక గురువులు ప్రవచనాలు తెలియజేయడం జరిగింది, భవాని మాత పూజలో పాల్గొన్న స్వాములకు శంకరా స్వామీజీ శాలువలతో ఘనంగా వారికి సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరేష్, సాయిలు, వెంకటయ్య, శాంతు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సభలో పాల్గొనండి


**-మాజీ ఎమ్మెల్యే ను కోరిన ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు**



**తాండూర్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి:-** భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా తాండూర్ లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల నాయకులు కోరారు. శనివారం రోజు పట్టణంలోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల నాయకులతో కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈనెల 14న తాండూర్ పట్టణంలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభకు హాజరు కావాలని పైలెట్ రోహిత్ రెడ్డిని కోరుతూ ప్రత్యేకంగ ఆహ్వానించారు. దీంతో సానుకూలంగా స్పందించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత అందరికీ కూడ ఒక ఆదర్శనీయుడని పేర్కొన్నారు. ఆయన జయంతి సభలో పాల్గొనడం కూడా తన ధర్మమని చెప్పారు. మీ విన్నపంతో పాటు తనకున్న అభిమానంతో కూడా పాల్గొంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్పీకర్ సార్ మా ఫీల్డ్ అసిస్టెంట్ల
# సమస్యలు పరిష్కరించండి

- స్పీకర్ కు వినతి పత్రం ఇచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు,
- ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్టిఇ ఇచ్చి, పే స్కేల్ వర్తింపచేసి,ఉద్యోగ భద్రత కల్పించాలి,
- 4779 సర్యులర్ ను రదు చేసి, లిస్ట్-3 క్రింద ఉద్యోగాలు కోల్పోయిన వారిని మళ్లీ తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలి,
- పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రు.35000 ఇవ్వాలి.
- ఫీల్డ్ అసిస్టెంట్ల హెల్త్ కార్డులు, జీవిత బీమా కల్పించాలి,
- గత ప్రభుత్వంలో పని చేసి కోల్పోయిన 31 నెలల జీతాలను ఇవ్వాలి.
- అర్హత గల ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పిస్తూ,మండల పరిధిలో బదిలీ కల్పించాలి.
- ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ సమయంలో మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి.



**ధారూర్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి)** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ క్షేత్ర సహాయకులకు)ఎఫ్టిఈ ఇచ్చి పే స్కేలు వర్తింపచేస్తూ,ఉద్యోగ భద్రత కల్పించాలి.మా సమస్యలు పరిష్కారం కొరకు సవినయంగా విన్నవించుటకు అవకాశం కల్పించినందుకు స్పీకర్ కు ధన్యవాదాలు తెలిపారు.శనివారం నాడు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందించారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లొ 2006 సంవత్సరంలో రాత పరీక్ష రాసి,రోస్టర్ పద్ధతి అనుగుణంగా రిజర్వేషన్ ద్వారా నియామకం చేయబడిన మేము రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు పనులు కల్పిస్తూ వారికి సకాలంలో వేతనాలు అందిస్తూపారదర్శకతతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని పనులను మరుగుదొడ్ల నిర్మాణం,వన మహొత్సవం,పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు,క్రీడా ప్రాంగణాలతో పాటు ప్రభుత్వం సూచించిన మేరకు గ్రామీణ ప్రాంతాలలో సమర్థవంతంగా కీలకపాత్ర పోషిస్తూ ప్రభుత్వానికి జాతీయస్థాయిలో అనేకమార్లు అవార్డులు తీసుకురావడం మా వంతు పాత్ర చాలా కీలకంగా పోషించామని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్ట్ అసిస్టెంట్లుగా గత 19 ఏళ్ల నుంచి చాలీ చాలని జీతాలతో మా జీవితాలను నెట్టుకొని వస్తున్నాం.పిఆర్సి విధానానికి అనుగుణంగా జీతాలు లేకపోవడంతో మేము మా కుటుంబాలను ఆర్థిక భారంతో నెట్టుకొస్తున్నాం.అంతేకాకుండా ఉ పాధి హామీ పథకంలో పని చేస్తున్న ఏ ఉద్యోగికి లేనివిధంగా ఫీల్డ్ అసిస్టెంట్ల మీద ఆచరణకు సాధ్యం కాని టార్గెట్లు మోపుతూ పని దినాల విధానంతో 4779 సర్కులర్ తెచ్చి గత 19 ఏళ్లుగా మానసికంగా,శారీరకంగా ఇబ్బందులకు గురి చేసిన ఓర్చి పని చేసినా కూడా ఉద్యోగాలను తొలగించచే విధంగా ఉన్న సర్కులర్ ను వ్యతిరేకిస్తూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదు.అట్టి సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుటకు ఫీల్డ్ అసిస్టెంట్ మందరం ప్రభుత్వానికి నోటీసు ఇచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 మార్చ్ 13న అకారణంగా విధులను నుంచి తొలగించి 2 సంవత్సరాల 5 నెలలు కరోనా సమయంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తూ నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని అందువలన దాదాపు 128 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రాణాలు కోల్పోయారు.2 సంవత్సరాల 5 నెలల జీతాలను కోల్పోవడం జరిగింది. అంతకుముందు పనిచేసిన మూడు నెలల జీతాలు రావాల్సి ఉండగా మొత్తం ఒక్కొక్క ఫీల్డ్ అసిస్టెంటు మూడు లక్షల పదివేల రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లింది.ఫీల్డ్ అసిస్టెంట్లకు థర్డ్ లిస్టు ద్వారా సుమారుగా 289 ఫీల్డ్ అసిస్టెంట్లను విధులకు దూరంగా ఉంచడం జగిరిందని తెలిపారు. అట్టి పరిస్థితులలో తెలంగాణలోని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్ లను అసెంబ్లీలో పలుమార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కొన్ని స్పష్టమైన హామీలను ఇచ్చి, వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది.(ఫీల్డ్ అసిస్టెంట్లకు, అంగన్ వాడిలకు,ఆశావర్కర్లకు, ఐకెపి ఉద్యోగులకు తక్షణమే వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు.)కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే కొత్త పిఆర్సి ఏర్పాటు చేసి ఆరు నెలల లోపు సిఫారసులు అమలు చేస్తామని మేనిఫెస్టోలో వెల్లడించారు.ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండవ పిఆర్సికి అనుగుణంగా జీతాలు పెంచాలని అదేవిధంగా ఉద్యోగ భద్రత అంశాన్ని కూడా మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని మా విన్నపాన్ని స్వీకరించి మా సమస్యలను పరిష్కస్తారని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు నయుమ్,అంజిలయ్య,గోపాల్,నర్సిములు,రామ్చంద్ర దయ్య,లాల్ సింగ్,శ్రీనివాస్ గోపాల్,ఆనందం,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాకారం ఆంజనేయస్వామి జాతర మహోత్సవం



**యాలాల్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** శ్రీబాకారం ఆంజనేయస్వామి జాతర మహోత్సవం కనుల పండుగ నిర్వహిస్తున్నట్లు హాజీపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో స్వామివారి పల్లెకి సేవలు అర్చకులు హర్ష జోషి, విష్ణు జోషి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. రాత్రి 8 గంటలకు దివ్య రథోత్సవ కార్యక్రమాన్ని అశేష భక్తజన వాహిని నడుమ నిర్వహించునున్నామన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సత్యనారాయణ స్వామి పూజలు నిర్వహించడంతోపాటు సాయంత్రం నాలుగు గంటలకు పెరుగు వసంతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ప్రాచీన చరిత్ర గల శ్రీ బాకార మాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు ఏ కోరిక కోరిన సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సనాతనమైన ఈ క్షేత్రము అతి పవిత్రమైనది అన్నారు. ఆధ్యాత్మి కార్యక్రమాలకు ఈ క్షేత్రము పేరుగాంచిందన్నారు. జాతర మహోత్సవంలో పాల్గొనే భక్తులు పవిత్రమైన మనసుతో పరిశుభ్రమైన దేహంతో శుభ్రమైన దుస్తులతో స్వామివారిని అర్జించి తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంకిరి మల్లేశం, చెన్నారం రవికుమార్, పోతుల చంద్రప్ప, చెన్నారం పకీరప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పతి గ్రామ అభివృద్ధిలో ముందుంటా



**యాలాల్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి** ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడానికి అనునిత్యం తాను ముందుంటానని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం యాలాల మండల పరిధిలోని అక్కంపల్లి జుంటుపల్లి గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్డులను మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తాతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తాను అన్నారు. ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందన్నారు. యాలాల మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాను అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపి తన సత్తా చూపబోతుందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి బిజెపి విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శివకుమార్ రమేష్ గౌడ్ దస్తప్ప నారాయణరెడ్డి జుట్టుపల్లి బిజెపి కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొడంగల్ లో ఘనంగా హనుమాన్ జయతోత్సవ వేడుక





### హనుమాన్ జయంతోత్స వేడుకలో అబ్బరుపరిచిన బైక్ ర్యాలీ

### కాషాయ జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా :


**కొడంగల్ ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి న్యూస్ :** శనివారం హనుమాన్ జయంతోత్సవం కార్యక్రమం ఉమ్మడి కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జయంతోత్సవ వేడుకలు జరుపుకొన్నారు . ఆంజనేయుడికి ప్రీతికరమైన రోజు శనివారం జయంతోత్సవం కావడంతో హనుమాన్ భక్తులతో పాటు ప్రజలందరూ తెల్లవారుజాము నుండి ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు . కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో హిందూ వాహిని సంస్థతో పాటు పలు ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో సిద్ధనోంపు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 11 సార్లు హనుమాన్ చాలీసా పఠనం నిర్వహించారు . అనంతరం అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీని కోడంగల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా కాసా జెండా ఊపి బైక్ ర్యాలీ నీ ప్రారంభించి మాట్లాడుతూ . ఆంజనేయుని చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రాముని బంటు మాత్రమే కాదు నిజజీవితంలో ప్రతి ఒక్కరూ ఆంజనేయుని వలె ధర్మబద్ధంగా , బుద్ధి కుశలత , ధీరత్వం , వినయ విధేయతలు తదితర సుగుణాలు కలిగిన వీర హనుమాన్ వలె ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని హనుమాన్ జయంతో శుభాకాంక్షలు తెలిపారు . హనుమాన్ చిత్రపటం తో వాహనాన్ని సుందరంగా అలంకరించి పలు పురవీధుల గుండా బైక్ ర్యాలీతో శ్రీరామ నామం , ఆంజనేయ నామస్మరణలతో పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు . బైక్ బైక్ ర్యాలీ ఆధ్యాంతం ప్రజలను భక్తులను అబ్బురపరిచింది . హనుమాన్ జయంతో కార్యక్రమం హిందూ వాహిని తో పాటు పలు ధార్మిక సంస్థల తో పాటు రాజకీయాలకతీతంగా హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు . కార్యక్రమంలో హిందూ వాహిని ప్రముఖుడు సూరారం రాకేష్ తో పాటు హిందూ వాహిని సభ్యులు మరియు పలు ధార్మిక సంస్థల సభ్యులు , పుర ప్రముఖులు , పుర ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు .

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**-నూతన చైర్మన్ లకు నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే**

**-దేవాలయాల చైర్మన్లుగా ప్రసాద్ గౌడ్, సతీష్ కుమార్**

**-చైర్మన్లను సన్మానించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు ఏప్రిల్ 12 ప్రజా జ్యోతి : -**తాండూరు నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు . శనివారం రోజు తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలోని శ్రీ పోట్లి మహారాజ్ ఆలయ కమిటీ చైర్మన్ గా, ప్రసాద్ గౌడ్, శ్రీ నగరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా సతీష్ కుమార్ లతో పాటు పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగ బాధ్యతలు చేపట్టానున్న చైర్మన్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని చెప్పారు . నూతనంగ బాధ్యతలు చేపట్టనున్న చైర్మన్లు, పాలకవర్గ కమిటీ సభ్యులు లను అభినందిస్తూ దేవాలయాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి నూతన చైర్మన్లు ప్రసాద్ గౌడ్, సతీష్ కుమార్, పాలకవర్గ సభ్యులు లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## సిసి రోడ్ పనులు ప్రారంభం

**బొంరాస్ పెట్ ఏప్రిల్ 12 ప్రజాజ్యోతి:**

బొంరాస్ పెట్ మండల కేంద్రంలో శనివారం రోజు 10 లక్షల సీసీ రోడ్డు పనులను పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో మండల పరిధిలోని అనేక గ్రామాలలో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్, రామ్ రెడ్డి, సంతోష్ కుమార్ ,మొయినుద్దీన్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**అడ్డాకుల, ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమన్న యాదవ్, క్యాసని శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

## కందూరులో అంబలి కేంద్రం ఏర్పాటు

**అడ్డాకుల, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో కీర్తిశేషులు ఉప్పల హనుమయ్య, కీర్తిశేషులు ఉప్పల పుష్పమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు ఉప్పల శ్రీకాంత్, ఉప్పల రమేష్ లు శుక్రవారం అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కారెడ్డి సుదర్శన్ రెడ్డి, గంగపురి యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కాటవరం శంకర్, గ్రామ పెద్దలు శ్యాంసుందర్ రెడ్డి, ఆకుల కృష్ణయ్య, రవీందర్, మారుతి, నాగరాజ్ గౌడ్, రామకృష్ణ, ఆర్టీసీ మన్యం, ఆంజనేయులు గౌడ్, నేరటి కొమ్మ మల్లేష్, బొంబాయి బుచ్చి, జంగం శ్రీను, జంగం రవి, చిన్న గౌడ్, తిరుపతి నాయక్, రవి నాయక్, వడ్డే రాజు, శేఖర్, పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల పనుల కోసం భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి టౌన్, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు పూర్తిచేసేందుకు మిగిలిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో భూసేకరణ, భూ నిర్వాసితుల పునరావాస ఏర్పాట్ల పై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుద్ధారం పెద్ద చెరువు, గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించిన భూసేకరణ పై ప్రధానంగా చర్చించారు. బుద్ధారం పెద్ద చెరువుకు సంబంధించిన 11.57 ఎకరాల భూమికి వారం రోజుల్లో అవార్డ్ పాస్ చేయాలని అనంతరం వెంటనే ధరణి పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. చెరువు లోపల అవసరమైన 205 ఎకరాల స్థలానికి సంబంధించి 109 ఎకరాలకు త్వరలో అవార్డ్ పాస్ చేయాలని మిగిలిన 96 ఎకరాలకు సర్వే చేయించాలని ఆర్డీఓ ను ఆదేశించారు. సర్వే అనంతరం గ్రామ సభ ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. గణప సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు సంబంధించి సర్వే పూర్తి అయిన 18 ఎకరాలకు, మరో 388 ఎకరాల స్థలానికి అవార్డ్ పాస్ చేయించాలని, ఇరిగేషన్ శాఖ తరపున వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మిగిలిన 197 ఎకరాలకు సర్వే చేయించాల్సిందిగా సూచించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు వేగవంతంగా జరగాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు డి కేశవరావు మిగతా డీ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో కనిపించని మామిడి పండ్లు





**-మామిడి పండ్ల కోసం ప్రజల ఎదురుచూపులు**

**-వాతావరణ మార్పిడితో దిగుబడిలో ప్రతికూల ఫలితాలు**

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11-ప్రజా జ్యోతి**

ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారం అయినప్పటికీ మార్కెట్లో మామిడికాయలు సరఫరా కాక పోవడంతో మామిడి పండ్ల కోసం వినియోగదారులు ఎదురుచూస్తున్నారు.వేసవి వచ్చిందంటే మార్చి నుంచే మార్కెట్లన్నీ మామిడికాయలతో నిండి ఉండేవి,కానీ దానికి భిన్నంగా ఈ ఏడాది సీజన్ కనిపిస్తుంది.సాధారణంగా జనవరిలోనే మామిడికాయలు ప్రారంభమవుతున్నప్పటికీ ఫిబ్రవరి మూడో వారం నుంచి మార్కెట్లోకి మామిడి కాయలు, పండ్లు వస్తుంటాయి,కానీ ఈ ఏడాది ఏప్రిల్ రెండో వారం అయినా మార్కెట్లోకి నాణ్యమైన మామిడి పండ్లు, కాయలు రావడం లేదు.ఇందుకు ప్రధాన కారణం గత సెప్టెంబర్ లో కురిసిన వానలే అని ఉద్యాన శాస్త్రవేత్తలు చెబుతున్నారు.పూతకు వచ్చే ముందు మామిడి తోటల్లో వాస్తవంగా జూన్, జూలైలో వచ్చే వానాలతోనే కొత్త చిగుళ్ళు వస్తాయి,రెండు నెలల తర్వాత చలి వాతావరణంతో ఆ చిగుళ్ళను పూతగా మార్చుకుంటుంది,అప్పుడు చెట్లకు నీరు,ఎరువులు వేస్తారు,సాధారణంగా ఆగస్టు నుంచి నీరు పెట్టడం నిలిపి వేస్తారు,నవంబర్ డిసెంబర్ లో పూత మొదలవుతుంది.ఈసారి

ఎందుకు భిన్నంగా సెప్టెంబర్ లో వానలొచ్చాయి దీంతో చలి కూడా అంతగా లేకపోవడంతో పూత తగ్గిపోయింది.నవంబర్,డిసెంబర్ లో రావాల్సిన పూత కాస్త జనవరి,ఫిబ్రవరి,మార్చి లోను రావడం తో ఎక్కువ వేడికి పూత రాలడంతో ఈ ప్రభావం కాత పై పడడంతో మార్కెట్లకు మామిడి పండ్లు రాని పరిస్థితి ఉంది.వాస్తవంగా ఈ సమయానికి మామిడి రైతులు పండ్ల వ్యాపారంలో బిజీగా ఉండాలికానీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి.

-పచ్చడికి మామిడి కాయలు ప్రియం:-

మామిడిపండ్ల సంగతి అలా ఉంచితే పచ్చడికి కాయలు మరింత ప్రియం కానున్నాయి.మార్చిలో పూత రాలిపోవడంతో పచ్చడి మామిడి కాయలు ఆశించిన స్థాయిలో మార్కెట్లకు రాలేదు,దీంతో ఈ ఏడాది మామిడి పచ్చడి పెట్టుకోవడం కూడా ఆలస్యం కానుంది.

-పూత రాలడంతో తగ్గుతున్న దిగుబడి:-

సాధారణంగా 10 వయసు దాటిన మామిడి చెట్లు సీజన్ లో 1.20 క్వింటాళ్ల దిగుబడి ఇస్తాయి.ఒక ఎకరానికి 3.5 నుంచి 4 టన్నులు దిగుబడి వస్తది, ఏప్రిల్ ఆఖరు లేదా మే ప్రారంభంలో కాయ కోతకు వస్తది కానీ ఈ ఎడాది పూత వచ్చే సమయానికి ఎండలు ముదరడంతో పూతరాలి గత ఏడాదితో పోలిస్తే దిగుబడి తగ్గే అవకాశం ఉందని ఉద్యాన శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే

**జయంతి వేడుకలు**

**పూలే దంపతుల విగ్రహం వద్ద ఘన నివాళి......**



**నర్వ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :-**

ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని,ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని ఉపాధ్యాయులు యం.మల్లేశ్,ఉస్మాన్ అన్నారు.శుక్రవారం పూలే జయంతిని పురస్కరించుకుని నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలో పూలే కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు వారు హాజరయ్యారు.పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అంటరానితనం,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి తన జీవితాన్ని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంకితం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని రాయికోడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు.పూలే విగ్రహ వ్యవస్థాపకులు యం.శంకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని పూలే దంపతుల విగ్రహాలకు గ్రామపెద్దలు,యువకుల సమక్షంలో

పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్ మాట్లాడుతూ కుల,మత,వర్గ,వర్ణంతో ముడిపడిన మూఢాచారాలు,సామాజిక కట్టుబాట్లు అనే సంకెళ్లను తెంపి,సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి చేసి భారత దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శం అన్నారు.ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రశంసించారు.విద్యతోనే సమసమాజ స్థాపన,అభివృద్ధి సాధ్యమని నమ్మి ఆ దిశగా విశేష కృషి చేసిన గొప్ప దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు.భారతదేశ చరిత్రలోనే బాలికల కోసం సొంతంగా ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి స్త్రీ విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన గొప్ప విద్యావేత్త జ్యోతి బాపూలే అన్నారు.ఆనాటి ఆధిపత్య వర్గాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మొక్కవోని దీక్షతో తన భార్య సావిత్రిబాయి పూలే కు స్వయంగా చదువు చెప్పి,ఉపాధ్యాయ శిక్షణను ఇప్పించి తాను నెలకొల్పిన పాఠశాలల్లో ఆమె ద్వారా విద్యా బోధన చేయించటం జరిగిందన్నారు.సమాజంలో కులవ్యవస్థ నిర్మూలనకోసం,స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన బాటలో మనమంతా నడవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పూలే కమిటి వ్యవస్థాపకులు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యం.శంకర్,మాజీ ఎంపిపి కొండా జయరాములు శెట్టి,వివిధ పార్టీల ముఖ్య నాయకులు కె.యన్.స్వామి,ఎం.నారాయణరెడ్డి,మన్సూర్ పాష,నౌసు వెంకటయ్య,పి అంజి,బి.రవి కుమార్,పూలే కమిటీ సభ్యులు పి.రవి కుమార్,ముష్టిపల్లి రామాంజనేయులు గౌడ్,వార్డు సభ్యులు రాము,భీమేష్ మేస్త్రి,నర్సన్ గౌడ్,సీపూర్ ఈశ్వర్,యువకులు టి.రమేష్,కే.నారి,బి.శివశంకర్,కే.చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నర్వ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** నేడు నర్వ మండల పరిధిలోని సీపూర్ గ్రామంలో ఐకేపీ మండల మహిళా సమాఖ్య,గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉదయం 11:00 గంటలకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచన తో రాష్ట్ర లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుంది.కనుక మండలంలోని కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రింట్,ఎలక్ట్రానిక్,డిజిటల్ మీడియా విలేకరులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## యువ వికాసం' దరఖాస్తులకు ప్రత్యేక కౌంటర్

## దరఖాస్తులను కర్యాలయం లో ఇవ్వండి..

**నర్వ మండలం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి :** రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణకు నర్వ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపిడిఓ టి శ్రీనివాసులు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకము దరఖాస్తు కొరకు చివరి తేదీ ఈనెల 14 వరకు ముగుస్తుంది.అర్హత ఉన్న యువత 14 వ తీదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇట్టి దరఖాస్తులను ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ పద్ధతిలో చేసుకోవచ్చు అన్నారు.ఆన్లైన్,ఆఫ్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు నర్వ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమర్పించాలన్నారు.ఈ పథకానికి 21 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వారు అర్హులు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసుకున్న దరఖాస్తుదారులు చాలామంది వాళ్ళ ఆన్లైన్ దరఖాస్తులను మండల కార్యాలయంలో సమర్పించలేదు.చివరి తేదీ 14వ తీదీ వరకు ఉన్నది.కనుక యువతీ,యువకులు దరఖాస్తు చేసుకున్న వారు,చేసుకునే వారు సరియైన సమయంలో సమర్పించాలాన్నారు.

## బావోజి జాతరలో బాంబ్ స్క్వాడ్, పోలీస్ జాగిలాలతో తనిఖీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 11:** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బావోజి జాతర సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బావోజిదేవాలయ పరిసరాల్లో బాంబ్ స్కాడ్ మరియు పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహించడం జరిగింది.ప్రజలకు భక్తులకు ఎవరికి ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలని ఎసై కోరారు.

# నేటి సమాజానికి జ్యోతిరావ్ పూలే ఆదర్శనీయుడు

**-జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.రఘు**

**నాగర్ కర్నూల్,( టౌన్ )ఏప్రిల్ 11 ప్రజాజ్యోతి**



నేటి సమాజానికి మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆదర్శనీయుడని నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.రఘు అన్నారు.ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ, జయంతి వేడుకలను ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. రఘు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సామాజిక తత్వవేత్త ఉద్యమకారుడు సంఘసేవకుడు జ్యోతిరావు గోవిందరావు పూలే అని మానవ ప్రాథమిక హక్కుల పై జ్ఞానాన్ని సంపాదించి పోరాడి అణగారిన వర్గాలను సామాజిక స్థితిలో ముందు ఉంచుటకు విశేషంగా పోరాడిన వ్యక్తి అని నేటి సమాజానికి ఆయన ఆదర్శనీయుడని అన్నారు.సమాజంలో అనగారిన వెనుకబడిన వర్గాల కు ఎంతో చేయూత నిచ్చి పోరాడిన వ్యక్తిని పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రవిశంకర్ నాయక్,డాక్టర్ అజీమ్,డాక్టర్ ప్రశాంత్, కార్యాలయ పాలనాధికారులు రామచంద్రయ్య, జమీరుద్దీన్,హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ యాదగిరి, ఆస్పత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన గద్వాల ఎల్ఐసి బ్రాంచ్

**-జాతీయస్థాయిలో 9వ స్థానంలో గుర్తింపు పొందిన గద్వాల్ బ్రాంచ్**

**-మేనేజర్లను మరియు ఏజెంట్లను సన్మానించిన డి.రంగారావు**

**-ఏజెంట్లు కష్టపడడంతోనే గద్వాల బ్రాంచ్ కు తొమ్మిదవ స్థానంలో ఉంది**

**గద్వాల( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 12:**



జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి భారతీయ జీవిత బీమా సంస్థ గద్వాల బ్రాంచ్ కు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది,ఈ సంవత్సరం ఆర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా హైదరాబాద్ డివిజన్ పరిధిలో ఉన్న బ్రాంచ్ లన్నిటినిలో అన్యుల్ బడ్జెట్ లో ని 7 పిల్లర్లు సాధించి మొదటి స్థానంలో కైవసం చేసుకుంది.జాతీయస్థాయిలో 9వ స్థానంలో సౌత్ సెంట్రల్ జోన్ స్థాయిలో5 దవ స్థానం కైవసం చేసుకుంది 2024–2025 సంవత్సరానికి గాను 8450 పాలసీలు పూర్తి చేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన విషయం సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జి,చందేశ్వర్ మీడియాకు తెలిపారు ఈ విజయం వెనక ప్రతి ఏజెంట్ మరియు ప్రతి ఉద్యోగు సహాయ సహకారాలు ఉన్నాయని తెలిపారు.ఈ సందర్భంగా విజయోత్సవాలు ఈ విజయోత్సవాల్లో పాల్గొనడానికి హైదరాబాద్ డివిజన్ నుండి విచ్చేసిన ముఖ్య అతిథులు జిలాని భాష ఫైర్ మేనేజర్ శ్రీరామచందర్,మేనేజర్ సెల్సేస్ లక్ష్మి పాల్గొన్న అనంతరం పూజతో కార్యక్రమం ప్రారంభించారు, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ చండి శ్వర్ అతిథులను సత్కరించి సభను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఐసిఈయు ఉద్యోగుల యూనియన్ సెక్రెటరీ డి. రంగారావు,అతిథులను సత్కరించి సభను ఉద్దేశించి ఏజెంట్లు కష్టపడడంతో గద్వాల జిల్లాలో ఉన్నటువంటి ఎల్ఐసి బ్రాంచ్ ను 9వ స్థానములో రావడం చాలా సంతోషమునూగా ఉంది అని తెలిపారు మరియు డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది,ఎల్ఐసిఏ వేణుగోపాల శర్మ,ఎల్ ఐ ఏ ఎఫ్ ఐ సెక్రెటరీ ఆర్ మురళీకృష్ణ తమ ఏజెంట్ల మిత్రులకు కృషి విజయానికి తోడ్పాటునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మేనేజర్లు,ఏజెంట్లు మరి ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శనేశ్వర స్వామికి తిలతైల అభిషేక పూజలు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 11 ప్రజా జ్యోత** బిజినపల్లి మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని శ్రీ నందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు శుక్రవారం నాడు ఆలయ చైర్మన్ వి.గోపాలరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి వేద అర్చక బృందం తో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మొదటగా మహాగణపతి పూజ ప్రారంభించి,శ్రీ సార్ధ సప్త జేష్ఠ మాత సమేత శనేశ్వర స్వామి వారికి ఒక వెయ్యి కుంభాలతో నువ్వుల నూనెతో ప్రత్యేక అభిషేక పూజలు, మహన్యాస పూర్వక అష్టోత్తర సహిత అభిషేక పూజలు అత్యంత వైభవంగ వేద అర్చక బృందం వారిచే వేద మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు.శనివారం ఆలయ ఆవరణలో ఉదయం తొమ్మిది గంటలకు ప్రత్యేకంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి వ్రతం



నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.వ్రతం అనంతరం శాంతి హోమం బలిహరణ, పూర్ణాహుతి,సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి చుట్టూ బండ్ల ప్రదర్శన, తిరుగుట ప్రత్యేక కార్యక్రమం ఉన్నట్లు ఆయన తెలిపారు. పూజలలో పాల్గొన్న భక్తులకు మరియు స్వామివారిని సందర్శించిన భక్తులందరికీ మధ్యాహ్నం అన్న ప్రసాద పంపిణీ ఉన్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షం పాత్ర కాగలరని కమిటీవారు కోరారు. పరమశివునికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక ద్రవ్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్,పుల్లయ్య, ప్రభాకరచారి,అర్చకులు గవ్వమటం శాంతి కుమార్,ఉమ్మయ్య, మల్లికార్జున్,గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి,మహిళలు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక అనుమతులు ఇవ్వండి

రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు



అడ్డాకుల. ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) ల్లాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇసుకను ఉచితంగా సరఫరా చేయుటకు అన్ని మండలాల తహసిల్దార్లు అనుమతులు ఇవ్వాలని రెవెన్యూ అధనపు కలెక్టర్ మోహన్ రావు సూచించారు. శుక్రవారం గనులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి అడ్డాకుల మండలంలోని రాచాల వాగులో ఇసుకను పరిశీలించారు. లబ్ధిదారుల నుంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు అవసరమయ్యే ఇసుక సరఫరాకు తహశీల్దార్ ను కోరిన వెంటనే తహశీల్దార్ మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారునికి సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

-నివాళులర్పించిన డీఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి వెనకబడిన వర్గాల కోసమే కాకుండా, మహిళా విద్యా హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ముందు వరసలో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి మూల్యాంకన కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ వెనకబడిన వర్గాల కోసమే కాకుండా,మహిళా హక్కులు ,విద్యా కోసం పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే. పూలే తన సతీమణి సావిత్రిబాయికి విద్యను నేర్పించి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని, నేటి ఉపాధ్యాయుడు పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు పాటుపడాలని అన్నారు.పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం 5వ రోజుకు రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష పేపర్లు తెలుగు 12795, హిందీ 11661, ఇంగ్లీష్ 8511, లెక్కలు 13645, ఫిజికల్ సైన్స్ 15525,బయోసైన్స్ 9439,సోషల్ 11513, ఒకేషనల్ 1166 పేపర్లు మూల్యాంకన చేసినట్లు డిఇఒ డిఇఒ తెలిపారు.కార్యక్రమంలో ఎగ్జామ్స్ ఏసి రాజశేఖర్ రావు,అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్ కురుమయ్య,మూల్యాంకనం పర్యవేక్షణ అధికారులు లతా దేవి,సత్యనారాయణ రెడ్డి,జె. శ్రీనివాస్ రెడ్డి, తిరుపతయ్య నరసింహులు, పాండు,సామ రమేష్, వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# బావోజీ జాతరకు పటిష్ట బందోబస్తు





కోస్గి సిఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్

సుమారు 150 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 11: నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డిపల్లి బావాజీ జాతర, గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీ లోక మాసందు దేవాలయం జాతర 11, 12,13,14 తేదీలలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుమారు 150 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని కోస్గి %జ×% సైదులు తెలిపారు. శుక్రవారం సాయంత్రం జాతర బందోబస్తుకొచ్చిన పోలీస్ అధికారులు సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... జాతరకు వచ్చే ప్రజలకు, భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పాయింట్స్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని, వాహనాల కొరకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జాతరకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. తెల్లవారుజామున రథోత్సవం జరిగే సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా బారికేట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, రథం చుట్టూ రోప్ పార్టీలతో పోలీసు బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జాతరలో పోలీస్ పీకెట్స్, ఫుట్ పెట్రోలింగ్, దొంగతనాలు,దోపిడీలు జరగకుండా మఫ్టీలో పోలీసులు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.జాతరలో మహిళల, అమ్మాయిలను రక్షణ కొరకు షి టీమ్ పోలీసులతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని జాతరకు వచ్చే భక్తులు చిన్నపిల్లలు ముసలి వాళ్లు ఎవరైనా తప్పిపోయిన పోలీస్ కంట్రోల్ రూమ్ లో లేదా దగ్గర్లోని పోలీసులకు తెలియజేయాలని కోరారు.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, బందోబస్తుకొచ్చిన పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకుంటున్న ఉచిత పాఠ్యపుస్తకాలు

-పుస్తకాల పంపిణీ పారదర్శకంగా చేయాలి -డీఈఓ రమేష్ కుమార్

నాగర్ కర్నూల్, (టౌన్ )ఏప్రిల్ 11ప్రజా జ్యోతి 2025-26 విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సకాలంలో ఉచిత పాఠ్యపుస్తకాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని,అందుకు అనుగుణంగా ప్రస్తుత వేసవిలోనే పాఠ్యపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాకు పాఠ్యపుస్తకాలు చేరుకుంటున్నాయని, నాగర్ కర్నూల్ పట్టణంలోని టెక్స్ట్ బుక్స్ గోదామును జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులుతో కలిసి డిఈఓ రమేష్ కుమార్ సందర్శించి,పాఠ్యపుస్తకాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ

వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ,జిల్లా పరిషత్,మండల పరిషత్,ఆదర్శ పాఠశాలలు, గురుకులాలు,కేజీబీవీలు కలుపుకొని జిల్లాలో మొత్తం 939 పాఠశాలల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు 72,641 మంది విద్యార్థులకు సుమారు 6 లక్షల వరకు ఉచిత పాఠ్యపుస్తకాలు అవసరమవుతాయన్నారు.జిల్లాకు పుస్తకాల రాక ప్రారంభమైందని ఇప్పటివరకు



35,710 వివిధ తరగతుల మధ్య మాల పాఠ్యపుస్తకాలు చేరుకున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని మే నెలలో జిల్లాకు పూర్తిస్థాయిలో పుస్తకాలు వస్తాయని,ఇక్కడి నుంచి మండలాలకు, మండలాల నుంచి పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తామని,కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచితపాఠ్యపుస్తకాలు అందజేస్తామని డిఇఒ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి పెట్టిందని,ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి తీవ్ర కృషి చేస్తోందని, వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్య పుస్తకాలన్నీ పంపిణీ చేయాలని ప్రణాళిక రూపొందించిందని, వేసవి సెలవులకు ముందే ఈ ఉచిత పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని డిఇఒ రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.ఆయన వెంట జిల్లా టెక్స్టుక్ మేనేజర్ నరసింహులు,వేంకటేశ్వర్లు ఉన్నారు.

# శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పోస్టర్ ను విడుదల చేసిన రవీందర్ యాదవ్

- భారాస పార్టీనే తెలంగాణకు ఎల్లప్పుడూ రక్ష - రవీందర్ యాదవ్
- ఈ నెల 27న వరంగల్ లో పెద్ద ఎత్తున
- తెలంగాణను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజకవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను వారితో కలిసి రవీందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారాస అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందున్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యామలవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ పాటుగా పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# CBIT-UPSCపరీక్ష పై అవగాహన సదస్సు



**హైదరాబాద్, ఏప్రిల్ 12, 2025 :** గండిపేటలోని చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో, హైదరాబాద్కు చెందినసెంచరీ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలోసాధించడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 21%ర్% సెంచరీ అకాడమీ చైర్మన్ శ్రీ పి. కృష్ణ ప్రదీప్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. %ఖూాజ% సిద్ధత కోసం రెండు సంవత్సరాల ప్రణాళిక ఎలా ఉండాలి అనే విషయంలో విద్యార్థులకు వివరిస్తూ సమయ పాలన, క్రమశిక్షణ, సాధనలే విజయం సాధించడానికి అవసరమన్నారు. %ఖూాజ% సిద్ధత కోసం ఆయన మూడు ముఖ్యమైన అంశాలు సూచించారు , సామాన్య %-% జనరల్ స్టడీస్ (%+ూ%), సమకాలీన %-% ప్రస్తుత సంఘటనలు (%జబతీతీవత్ ూటఖ్తుఅతీం%), సాధన %-% నిరంతర అభ్యాసం. అకాడమీ చీఫ్ మెంటర్ డా. భవానీ శంకర్ మాట్లాడుతూ %ఖూం% అకాడమీకి యూపీఎస్సీ పై ఉన్న అనుభవాన్ని మరియు ప్రిపరేషన్ టిప్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా %ఖూాజ% కి అవసరమైన ప్రత్యేక స్టడీ మెటీరియల్ను విడుదల చేసి లైబ్రరీలో అందుబాటులో ఉంచారు. జి.ఎన్.ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.

# పసుమాములలో ఘనంగా శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

ముఖ్యఅతిథిగా విచ్చేసి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**అబ్దుల్లా పూర్ మెట్టు ఏప్రిల్ 12( ప్రజా జ్యోతి):** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పసుమాముల గ్రామంలోని కొండపై కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పసుమాముల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శ్రీ సీతా రామచంద్ర స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజ నిర్వహించారు. పసుమాముల గ్రామ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొనడంతో ఆలయ పరిసర ప్రాంతాలు రామనామ స్మరణతో మారుమ్రోగి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి. బ్రహ్మోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు చోటు చేసుకోకుండా అన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కొత్తపల్లి జైపాల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ శ్రీ సీతా రామచంద్రస్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవ వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సంవత్సరం ప్రజలందరికీ ఆ స్వామివారు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి రైతన్నలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేసే భక్తుల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతుండడం సంతోషకరమన్నారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు సైతం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి కళ్యాణ మహోత్సవ వేడుకలను జయప్రదం చేశారు.



## హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం: కైతాపురం జితేందర్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** సప్తగిరి ఎన్ క్లేవ్, మదీనగూడ లో, హాఫీజ్ పెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ హాఫీజ్ పెట్ డివిజన్ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి డివిజన్ ఇంచార్జ్ అరుణ్ కుమార్ బిజెపి సీనియర్ నాయకులు శేరిలింగంపల్లి అసెంబ్లీ పాల్గొని, మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి, రానున్న రోజుల్లో డివిజన్లో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలు, సంస్థాగత విషయాలపై చర్చించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి క్రియాశీలక సభ్యులు మహేష్ యాదవ్, కోటేశ్వరరావు, అజిత్తే నాపతి, రమణయ్య, రవి గౌడ్, ప్ర థ్వీ కాంత్ గౌడ్, పవన్ కుమార్,సత్యనారాయణ రాజు, రాధాకృష్ణ, నిర్మల,పావని,రవి ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణంరాజు, కృష్ణయ్య,రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నవీన్, సుబ్బారావు, శివాజీ, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్: ఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** 126 - జగద్గిరి గుట్ట డివిజన్ లోని సలాసర్ దేవాలయం వద్ద హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిబలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం శోభాయాత్ర ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, బ్రహ్మానంద చారి, మహేందర్, పాపిరెడ్డి, బసవేశ్వర్, ఆజమ్, మనోజ్, నాని, నరేష్, త్రివేణి, హిందూ వాహిని కుత్బుల్లాపూర్ బాగ్ సభ్యులు శ్యామ్, రవి, సంతోష్, ప్రతాప్, షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.





# చందానగర్ నూతన సీఐతో రవీందర్ యాదవ్ మర్యాద పూర్వక భేటీ

+ ఈ సందర్భంగా సీఐని సన్మానించిన రవీందర్ యాదవ్
+ బాధితులకు అండగా నిలబడాల్సిన గురుతర బాధ్యత పోలీసులది -రవీందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా నియమితులైన సుంకరి విజయ్ ను భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. చందానగర్ లోని పలు సమస్యలు, పరిస్థితులపై ఇరువురు చర్చించారు. నేరాలు అదుపు చేసేలా తన వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. చందానగర్ ప్రాంతం కీలకమైనదని,వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు నివసిస్తున్నారని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ కర్తవ్యాన్ని కొనసాగించాలని వెల్లడించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సుంకరి విజయ్ కు ఎప్పుడు తాము అండగా ఉంటామని రవీందర్ యాదవ్ తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం దక్కేలా చూడాల్సిన గురుతర బాధ్యతలు ఉన్నాయని,వారికి భరోసాను ఇస్తూ ప్రజలకు అండగా నిలవాలని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. అదేవిధంగా సిఐ స్పందిస్తూ నా దగ్గరికి వచ్చే బాధితులను ప్రజల కు న్యాయం జరిగేటట్లు చూస్తానని ఆయన తెలిపారు.

# దాతల సహకారంతో పాఠశాలకు కుర్చీలు బహుకరణ

**కుర్చీలు బహుకరించిన పెద్దాపురం నరసింహ**

**యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** దాతల సహకారం వల్లే పాఠశాల మరింతగా అభివృద్ధి చెందుతుందని యువజన సంఘం నాయకులు కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగంగా శనివారం కొత్తపల్లి జడ్పీ హైస్కూల్, ఎంపీపీఎస్ ప్రైమరీ స్కూల్లో కార్యాలయ అవసరార్థమై పెద్దాపురం నరసింహ ఇన్చార్జిఅలీ, ఇతర టీచర్లకు కుర్చీలను బహుకరించి పాఠశాల అభివృద్ధికి తన తోడ్పాటును అందజేశారు. అనంతరం ఆలీ మాట్లాడారు. దాతలు సహకరిస్తే పాఠశాల మరింత అభివృద్ధిని సాధించడంతో పాటు విద్యార్థుల మరింత అభ్యున్నతికి తోడ్పాటు అందించిన వారవుతారని అన్నారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. కుర్చీలు బహుకరించిన నరసింహకు టీచర్లంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు విప్లవ కుమార్, పోలె రవి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం నరోత్తంరెడ్డి, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.



# విద్యార్థుల్లో ఊహాశక్తి పెంపొందేందుకు పుస్తక పఠనం అవసరం...కరస్పాండెంట్ టివ రెడ్డి.

**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ ..12.( ప్రజా జ్యోతి ):** చ్చనాటి విద్యార్థి దశ నుండే విద్యార్థుల ఊహాశక్తిని పెంపొందించేందుకు పుస్తకపఠనం ఎంతో ఉపయోగపడుతుందని సెయింట్ పీటర్స్ పాఠశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు తాతయ్యలు,అమ్మమ్మలతో డిఈఎఆర్(డియర్)కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. ఈ దేశ భవిష్యత్తు చిన్నారుల తరగతి గదిల్లోనే ఉంటుందని,అలాంటివారిని పూర్తిస్థాయిలో విద్య వైపు మల్లించి దేశ భవిష్యత్తు తీర్చి దిద్దుకోడానికి వారిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. ఒక పాఠశాలలోని విద్యార్థుల్లో ఊహాశక్తి పెంచాలంటే,అది పుస్తకాలు చదవడం అలవాటు ద్వారా సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ టి అరుణారెడ్డి మాట్లాడుతు పిల్లలతో పాటు తల్లిదండ్రులు,తాతయ్యలు కూడా పుస్తక పఠనంలో భాగస్వాములవడం చాలా ఆనందంగా ఉందని,ఈ కార్యక్రమం కుటుంబ పఠన సంస్కృతికి ఆదర్శంగా నిలుస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ కె సువర్ణ మాట్లాడుతు డిఈఎఆర్(డియర్) సెలబ్రేషన్స్ ద్వారా పుస్తక పఠనాన్ని కుటుంబ అనుబంధంతో కలిపి,పిల్లల్లో సృజనాత్మకతను ప్రేరేపిస్తుందని,ఈ పఠనాన్ని జీవితంలో ఒక భాగంగా మార్చే మొదటి అంశంగా నిలుస్తుందని అన్నారు. ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు పిల్లల్లో పుస్తక



పఠనంపై ఆసక్తి,ప్రేమను పెంచుతాయని,తమ బిడ్డ పుస్తక పాత్రల వేషధారణలో పాల్గొనడం చూసి చాలా ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు. అదేవిధంగా తమ మనవళ్లకు కథలు చెప్పడం మళ్లీ అనుభూతి కలిగించిందని పలువురు తాతయ్యలు,అమ్మమ్మలు అన్నారు. పాఠశాల నుంచి ఇలాంటి ఆహ్వానం రావడం చాలా ప్రత్యేకమని ఆనందం వ్యక్తం చేసారు. పిల్లల ముఖాల్లో కనిపించిన ఉత్సాహం చూస్తే పఠనం వారికి ఎంత విలువైందో అర్థమవుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ వేడుక సందర్భంగా ప్రతి విద్యార్థి ఓ కథానాయకుడిగా మారి ల్యాండ్స్,కవితా మూలాలు,పఠన పాడ్లు,స్టోరీ బోర్డ్స్ ద్వారా పుస్తక ప్రపంచంలోకి ప్రవేశించారు,చిన్నారులు తమ ఇష్టమైన పుస్తకాలు తీసుకొచ్చి పఠనం చేశారు. తాతలు,అమ్మమ్మలతో కథలు పంచుకున్నారు.

# బలమూ ధైర్యమూ పరాక్రమానికి మారుపేరు హనుమాన్

+ పట్టుదలకు,కార్యదీక్షకు మరియు స్వామి భక్తికి మారుపేరు హనుమంతుడు
+ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** రామ భక్తుడు హనుమాన్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండా లో గల శ్రీ శ్రీ వీరాంజనేయ దేవాలయం లో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రామదూత హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బలమూ, ధైర్యమూ, పరాక్రమానికి మారుపేరు హనుమాన్ అని అన్నారు. హనుమాన్ జయంతి, వానర దేవుడు మరియు శ్రీరాముని యొక్క అమిత భక్తుడైన హనుమంతుని జన్మ జ్ఞాపకార్థం జరుపుకుంటారని, చైత్రమాసంలో పౌర్ణమి రోజున ఈ పండుగను జరుపుకుంటారని, హనుమంతుడిని ఆరాధించడం వల్ల మనకు దుష్టశక్తుల నుండి రక్షణ లభిస్తుందని,చెడుపై విజయం



సాధించడంలో సహాయ పడుతుందని అన్ని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఈ పండుగను జరుపుకుంటారని వారు తెలిపారు. ఆ హనుమంతుడి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీరామ్, రమేష్, మధు,గోపనపల్లి తండా గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభకు బారిగా తరలి రండి

**-సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఆదర్శ్ రెడ్డి**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** బహుజన సంక్షేమానికి పాటుపడుతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఈ నెల 27న వరంగల్‌లో తన 25వ రజతోత్సవ బారి బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీఆర్ఎస్ పార్టీ స్థాపించిన 25 ఏళ్లలో ఎన్నో ఉద్యమాలు, విజయాలను సాధించిందని కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన జరిగిందని. గడిచిన పది సంవత్సరాల కాలం లో రాష్ట్రాన్ని భారతదేశంలోని నెంబర్ వన్ గా నిలిచేలా ప్రభుత్వాన్ని నడిపారని, తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన ఘనత కెసిఆర్ దనని అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, విద్యార్థులు, యువత తీవ్రంగా నష్టపోతున్నారని, "రుణమాఫీ పేరిట రైతులను నిలువు న మోసం చేసింది అని అన్నారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న



బారి బహిరంగ సభ బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని, ఆదర్శ్ రెడ్డి అన్నారు పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సభకు, తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్,గడీల శ్రీకాంత్ గౌడ్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,సోమిరెడ్డి, మనిక్ యాదవ్, బొల్లారం మున్సిపాలిటీ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, మాజీ సర్పంచ్‌లు సురేందర్ గౌడ్,ప్రకాష్ చారి,జనార్ధన్, భార్గవ్,రవిందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూలే జయంతి వేడుకలు

**చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** భారతదేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త సత్య శోధకుడు దీనబంధు విద్య జ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పూలే కుల నిర్మూలన కోసం మహిళల విద్య కోసం పాటుపడిన మహనీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయ సాధన కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ మాలిక్ విజయలక్ష్మి విష్ణుప్రియ కవిత గెస్ట్ అధ్యాపకులు రాగిణి వేణుగోపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మాన్ ప్లస్ హమ్మెల్-పట్టిన్స్ ఇంక్' భాగస్వామ్యం




**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** వడపోత వ్యవస్థలను అందించడంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంస్థలలో ఒకటైన మాన్ ప్లస్ హమ్మెల్, ఎల్జి ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన పట్టిన్స్ ఇంక్ తో భాగస్వామ్యం చేసుకున్నట్లు మాన్ ప్లస్ హమ్మెల్ తయారీ ఇంజనీరింగ్ సీనియర్ మేనేజర్ స్టీవెన్ ఓవెన్స్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా ఎల్జి యొక్క అధునాతన గాలి కంప్రెసర్‌లు, డ్రైయర్‌ల తో శక్తివంతమైన కొత్త వ్యవస్థ, గణనీయమైన రీతిలో ఖర్చు ఆదా చేయటంతో పాటు మెరుగైన ఉత్పత్తి సామర్థ్యం నాణ్యతకు దారి తీసిందన్నారు.

## బాలిక కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** కేశంపేట మండల కేంద్రంలో శనివారం ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతూ చనిపోయిన చిర్ర శృతి (4) కుటుంబానికి మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ.5 వేల రూపాయలు, ఆర్థిక సహాయం అందజేశారు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్ రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, ఎద్మ హరికిషన్ రెడ్డి, ఎద్మ సురేందర్ రెడ్డి, పోలేపోగు మురళీమోహన్, తిమ్మగళ్ల కృష్ణయ్య, తిమ్మగళ్ళ రామచంద్రి, సిర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్క మహాదేవి సమ సమాజ స్థాపన కృషి చేసిన మహిళ

+ **మహాత్మ బసవేశ్వరుని సమకాలికురాలు అక్కమాదేవి**



**సంగారెడ్డి , ఏప్రిల్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ప్రసిద్ధిచెందిన శివ భక్తురాలు, గోదాదేవి వలెనే ఈమె శ్రీశైల మల్లీశ్వరున్నే తన పతిగా భావించి, తన కోరికను కఠోర నియమాల ద్వారా సాధించింది. ఈమె వీరశైవ ఉద్యమాన్ని స్థాపించిన బసవేశ్వరుని సమకాలికురాలు (12 శతాబ్దం). అక్క మహాదేవి కర్ణాటకలోని షిమోగా సమీపంలోని ఉడుతడి గ్రామంలో సుమతి, నిర్మలశెట్టి దంపతులకు జన్మించింది. పార్వతీదేవి అంశతో జన్మించినట్లు భావించిన తల్లిదండ్రులు మహాదేవి అని పేరుపెట్టారు. కుటుంబ సంప్రదాయాన్ని అనుసరించి బాల్యంలోనే శివదీక్ష, పంచాక్షరీ మంత్ర ఉపదేశం జరిగాయి. ఉడుతడిని పాలించే రాజు కౌశికుడు ఒకనాడు నగరంలో ఊరేగుతుండగా, బాల్య చాపల్యంతో రాజును మేడలపై నుండి చూస్తూ ఉన్న బాలికలలో అందాల సుందరి మహాదేవి అతని కంటబడింది. వెంటనే ఎలాగైనా ఆమెను తన రాణిగా చేసుకోవాలని తలచి మంత్రిని మహాదేవి తల్లిదండ్రుల వద్దకు పంపాడు. వారు అంగీకరించకపోవడంతో మంత్రి వారిని అధికార దర్పంతో భయపెట్టాడు. తల్లిదండ్రుల అవస్థ గమనించిన మహాదేవి ఒక ఉపాయ మాలోచించి, రాజు తాను విధించే మూడు కోర్కెలు చెల్లిస్తే తాను వివాహమాడగలనని, ఏ ఒక్కదానికి భంగం వాటిల్లినా తాను స్వతంత్రురాలినై వెళ్ళిపోతానని తెలిపింది. రాజు అంగీకరించడంలో మహాదేవి రాజ మందిరం ప్రవేశించి నిత్యం లింగపూజ చేస్తూ, గురు జంగములకు తోడ్పడుతూ, అనుభవ మంటపములో పాల్గొంటూ కాలం గడపసాగింది. కొంత కాలానికి కౌశికుడు ఆమె వ్రతానికి భంగం కలిగించాడు. ఒకనాటి రాత్రి ఆమె పడకగదిలో నిద్రిస్తుండగా తమ కుటుంబ ఆరాధ్య గురువైన గురులింగదేవుడు వచ్చాడని తెలిసి ఆమె ఉన్నపాటున (దిగంబరిగా) బయటికి వచ్చి గురుదర్శనం చేసుకొనగా, వస్త్రాలు ధరించి రావలసిందిగా గురులింగదేవుడు ఆమెను ఆజ్ఞాపించాడు. ఆమె ధరిస్తున్న చీరను కౌశికుడు లాగేస్తూ, "పరమభక్తురాలివి గదా, నీకు వస్త్రం ఎందుకు?" అని అపహాస్యం చేస్తాడు. తక్షణం ఆమె నిడువైన కేశాలను మరింత పెద్దవిగా చేసి శరీరాన్ని కప్పివేసి గురుదర్శనం చేసుకుంటుంది. అప్పటినుండి అక్క మహాదేవి వస్త్రాలు ధరింపక జీవితాంతం కేశాంబరిగానే ఉండిపోయింది. రాజమందిరం నుండి బయటపడిన మహాదేవి అనేక కష్టాలను ఎదుర్కొని కళ్యాణ పట్టణం చేరుతుంది. అనుభవ మంటపానికి అధిపతి ప్రభుదేవుడు ఆమెను పరీక్షించి మంటప ప్రవేశం కల్పిస్తాడు. బసవేశ్వరుడు ఆమె తేజస్సుకు, వైరాగ్యానికి ముగ్ధుడైనాడు. అనుభవ మంటపంలోని వారందరూ ఆమెను అక్కగా భావిస్తారు. ఆనాటి నుండి ఆమె అక్క మహాదేవిగా ప్రఖ్యాతిచెందినది. ఆమె మహాలింగైక్యం కావాలని ప్రభుదేవునికి తెలుపుతుంది. అతడు శ్రీశైలంలో కదళీ వనంలోగల జ్యోతిర్లింగంలో ఐక్యం కావడం మంచిదని చెబుతాడు. ఎంతో కష్టపడి ఆమె శ్రీశైలం చేరుకుంటుంది. అనతికాలంలోనే ఆమె శ్రీశైల మల్లిఖార్జునిలో ఐక్యమైపోతుంది అక్కమహాదేవి గుహ నల్లమల అడవుల్లో కృష్ణా నది ఒడ్డున అక్కమహాదేవి గుహ ఉంది. ఇది శ్రీశైలం లోని పాతాళ గంగ నుంచి 16 కిలోమీటర్ల దూరం కృష్ణా నదిలో పడవలో ప్రయాణించవలసి ఉంటుంది. అటవీశాఖ నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట నుండి 5 కిలోమీటర్ల మార్గం నిర్మించడంతో ఈ గుహకు చుట్టుపక్కల ప్రదేశాలకు వెళ్ళవచ్చు, అటవీ ప్రాంతంలో జీపులో 5 కిలోమీటర్లు ప్రయాణం చేసి అర కిలోమీటరు కొండమీదకు వెళితే ఈ గుహ కనపడుతుంది.

**అక్క మహాదేవి వచనాలు**

అక్క మహాదేవి వచనాలు కన్నడ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఆమె రచనలలో అక్కగళపిటికే, కొరవంజి వచనార్థ అన్నవి మిక్కిలి ప్రాచుర్యం పొందాయి. ఆమె వచనాలు గోదాదేవి తిరుప్పావైతో సాటిరాగలవి. ఆమె తన వచనాల్లో వస్త్రధారణ గురించి ఇలా చెప్పింది: "ఈ ప్రపంచమంతా ఆ దేవుడే నిండిపోయి ఉండగా, తమ అంగవస్త్రం తొలగితే సిగ్గు పడతారెందుకో జనులు ? "ప్రతి చోటా ఆ దేవుడి నయనమే వీక్షిస్తున్నప్పుడు, నీవు దేనిని దాచగలవు ? ఆమె ఇంకా ఇలా అంటుంది తన వచనాల్లో– "ఆకలి వేస్తే భిక్షపాత్రలో అన్నముంది, దాహం వేస్తే బావులు,చెరువులు,నదులున్నాయి, నిద్ర ముంచుకొస్తే శిథిలాలయా లున్నాయి, నా తోడు నువ్వున్నావు చెన్న మల్లికార్జునా !

# బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్‌కు బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** రాజ్యసభ సభ్యులు బీసీ నినాదంతో ఉమ్మడి రాష్ట్రాలకు వెలుగు వెలిగించిన ఆర్ కృష్ణ ను తేదీ 13 ఏప్రిల్ 20 25 బషీర్బాగ్ క్లబ్లో బీసీ ఆరాధ్య దైవం బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ సమావేశానికి ఆహ్వానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్. తేదీ 13 ఏప్రిల్ 2025 బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిజాం కాలేజ్ కి ఎదురుగా బీపీ మండల్ అవార్డ్స్ ను ప్రధానం చేసే ముఖ్య కార్యక్రమం యాదవ రాజ్యాధికారం సాధన సమితి మరియు బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల్ అవార్డ్స్ ను ప్రధాన చేసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగు రెండు రాష్ట్రాల ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ అన్నను అవార్డు ఫంక్షన్స్ కు సాదరంగా గౌరవప్రదంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ ఆర్ కృష్ణ అన్నను ఆహ్వానిస్తూ తమరి అను చరగణం కార్యకర్తలు అభిమానులను తీసుకొని వచ్చి అవార్డ్స్ ఫంక్షన్ సమావేశం జయప్రదం చేయాలని కోరడం జరిగింది ఆర్ కృష్ణన్న కూడా హామీ ఇస్తూ నేను నా అభిమానుల తో పాటు వచ్చి విజయవంతం చేస్తానని బేరి రామచంద్ర యాదవ్ గారిని హామీ ఇవ్వడం జరిగింది. బీసీ ఆరాధ్య దైవం బీపీ మండల్ బీహార్ ముఖ్యమంత్రి యే కాకుండా బీసీలకు సంక్షేమ పథంగా మరియు సామాజిక న్యాయం అభివృద్ధికోసం వీపీ సింగ్ ప్రభుత్వానికి 40 సిఫార్సులను నివేదించడం గొప్ప విశేషం అందులో భాగంగా మూడు సిఫార్సులను ఇంప్లిమెంట్ కూడా చేయడం జరిగింది మేమెంతో మాకు అంత మన ఓటు మనం వేసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారమైన బీసీలు 50% ఉన్నారు అధికారం మనదే. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం మేరకు 42% స్థానిక ఎన్నికలు మునిసిపల్ జిహెచ్ఎంసి అన్నింట రిజర్వేషన్ కల్పించాలని బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాలకు డిమాండ్ చేయడం జరిగింది. ఆర్ కృష్ణన్న ఆహ్వాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, శేరిలింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్, రామకృష్ణ గౌడ్ మాధవరావు విజయ్ మధు కోటేశ్వరరావు కృష్ణ ఈశ్వర్ నరేష్ పెద్దలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొంటారు.



## నేడు యాచారంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పర్యటన

+ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** నేడు మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలతోపాటు ఆధ్యాత్మిక చింతనకు నెలవైన దేవాలయాల్లో పూజాభిషేక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పాల్గొననున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నేడు మండల పరిధిలోని మల్కీజుగూడలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, నందివనపర్తిలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు, జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సంగెం సత్తయ్య విగ్రహ విష్కరణ, ధర్మన్నగూడలో పలు అభివృద్ధి పనుల శంకుస్థా పనలకు రానున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పర్యటనను దృష్టిలో ఉంచుకొని మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సిద్ధేశ్వర్ ఆమరణ నిరాహార దీక్షపై కేంద్రం స్పందించాలి

+ జాతీయ ఓబీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న సిద్ధేశ్వర్ ప్రాణాలు రక్షించాలని జాతీయ ఓబీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. సిద్ధేశ్వర్ ఆమరణ నిరాహార దీక్షపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పంపించిన బీసీ బిల్లులను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేస్తామనే హామీని సిద్ధేశ్వర పటేల్ కి ఇవ్వాలన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ 42శాతం బీసీ బిల్లును రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చాలని, దేశవ్యాప్త జనగణనలో కులగణనను వెంటనే జరపాలని ఢిల్లీలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న సిద్ధేశ్వర పటేల్ ను కలిసి మద్దతు తెలిపినట్లు చెప్పారు. ఆరోగ్యం చాలా ప్రమాదకర దశలో క్రమక్రమంగా క్షీణిస్తుందన్నారు. గత ఐదేళ్లుగా నిరవధికంగా వాయిదా పడుతున్న జనగణనను కులగణనతో కలిపి వెంటనే చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు వెంటనే తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఈ సమస్యను సీరియస్ గా తీసుకొని సిద్ధేశ్వర పటేల్ ను ప్రాణహాని నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.




## మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్

**నంది వనపర్తి లో విజ్ఞాన సభ కరపత్రాలు విడుదల**

**యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** అంటరాని వర్గాల అస్పృశ్యత నిర్మూలనకై నిర్విరామంగా కృషిచేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు మండలి గోపాల్ పిలుపునిచ్చారు. నందివనపర్తిలో జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాలు - అంబేద్కర్ జ్ఞాన సభల కరపత్రాలను శనివారం మండలి గోపాల్ ఇతరులు విడుదల చేశారు. అనంతరం గోపాల్ మాట్లాడారు. అంబేద్కర్ స్ఫూర్తిని, రాజ్యాంగ ప్రాముఖ్యతను భవిష్యత్తు తరాలకు అందించే లక్ష్యంగా ఈ సభ జరగనున్నట్లు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత,



బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ ఆధ్వర్యంలో ఆయన ఆశయ సాధన కోసం, నిరంతరం శ్రమిస్తూ అనేక సమస్యలపై ఉద్యమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. జ్ఞానసభకు మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు

## ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సెలెన్సీ అవార్డు-25 ప్రధానం





**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** గత 50 బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలు చదువుకోసం కృషి చేస్తున్న ఆర్.కృష్ణయ్యకు 'మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సెలెన్సీ అవార్డు-2025'తో పాటు రూ.1,01116 నగదును ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ చేతుల మీదుగా అందజేసినట్లు తెలంగాణ మేధావుల పోరాట రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య 40 ఏళ్ల పోరాడి 2000 జీవోలు తెచ్చారన్నారు. నేడు బీసీలు చదువుతున్నారంటే కృష్ణయ్య పోరాడి 1500 గురుకుల పాఠశాలలు పెట్టించడం వల్లనే అన్నారు. అందులో ఎనిమిది లక్షల మంది ఉచితంగా చదువుతున్నారన్నారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చదువు అనే ఆయుధంతో సమాజంలో గుర్తింపు గౌరవం సాధించడంలో జ్యోతిరావు పూలేను నేటి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముత్యం వెంకన్న గౌడ్, జి వేణుగోపాల్, బి.సూర్య, కె.జానకిరామ్, డాక్టర్ శోభారాణి, ఎస్.రామ రామకృష్ణ శాస్త్రి, బీసీ యువజన విద్యార్థి మహిళ ఉద్యోగ సంఘాల నాయకులు ఆర్.కృష్ణయ్యను శాలువా, పూల పూలమాల, జ్ఞాపకతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మీ సేవాలో 49 ఏళ్ల లోపు అనాధలు సర్టిఫికెట్ తీసుకోవాలి

**తెలంగాణ అనాధల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బొక్క వెంకటయ్య**

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** 49 ఏళ్ల లోపు అనాధలు మీ సేవా ద్వారా తహసీల్దార్ జారీ చేసే అనాధ సర్టిఫికెట్స్ తీసుకవాలని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, అనాధ హక్కుల పోరాట వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 49 ఏళ్ల లోపు అనాధలకు అనాధ ధృవీకరణ పత్రం అందజేయాలని రెవిన్యూ శాఖ నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లకు ఉత్తర్వులు జారీ అయ్యాయని వెంకటయ్య పేర్కొన్నారు. అనాధల వయోపరిమితి తక్కువగా ఉన్నందున 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్ డీ చదివే అనాధలు అనాధ ధ్రువ పత్రాలు లేక, వారికీ అడ్మిషన్స్ దొరకక తీవ్రంగా ఇబందులు పడుతున్నారన్నారు. కొందరు చదువులే మానేస్తూ రోడ్ల పాలవుతున్నారని అన్నారు. ఎక్కువగా అమ్మాయిలు తీవ్రంగా ఇబంధులు పడుతున్నారని, వారి బాధలని దృష్టిలో పెట్టుకొని 49 సం.రాల లోపు ఉన్న అందరి అనాధలకు ధ్రువ పాత్రలు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇప్పించావన్నారు. అలాగే ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 26 ఏళ్ల నుంచి అనాధల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేసి అనాధలకు లబ్ది చేకూరేలా ఎన్నో జీవోలు తీయించానని వెంకటయ్య అన్నారు. అనాధల వయోపరిమితి పెంపు మరో విజయం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అంధలమంతా ఋణపడి ఉంటామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అనాధలకు ప్రయోజనం చేకూరేలా మరిన్ని పోరాటాలు చేపడతానని అన్నారు. గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే వాళ్లు కూడా అనాధ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలన్నారు. గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే వాళ్లు అందరూ హాస్టల్స్ గాని ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ప్రభుత్వంతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీకి అనాధలమంతా ఋణపడి ఉంటామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అనాధలకు ప్రయోజనం చేకూరేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 33 జిల్లాల్లో ఉంటున్న అనాధలు అందరూ కూడా 49 సం.ల లోపు ఉన్న అనాధలకు ఎక్కడైనా తహసీల్దార్స్ అనాధ ధ్రువ పత్రాలు ఇవ్వనట్లయితే తనదృష్టికి తీసురవాలన్నారు. ప్రతి ఒక్కరికి అనాధ ధ్రువ పాత్రలిచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే అకాడమిక్ ఇయర్లో అన్ని గురుకులాల్లో అనాధలకు 3 శాతం సీట్లు తీసుకోవాలన్నారు. సీటు రాక పోతే తన దృష్టికి తెస్తే సీటు ఇప్పిస్తానన్నారు.





## చింతుల్లలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి): చింతుల్లలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. డివైఎఫ్ఐ అధ్యక్షులు మస్కు రూపేందర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘం ట్రెజరీ నాగని గోపాల్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారని చిన్నతనం నుంచి అస్పృశ్యతకు గురవుతూ ఎన్నో ఇబ్బందులు పడుతూ ఆయన చదువుకున్నారనీ అన్నారు. ఆయన వివాహ అనంతరం అతని భార్య అయిన సావిత్రిబాయి పూలే కూడా చదువు నేర్పించి వారిద్దరూ బడుగు బలహీన వర్గాల కోసం ముఖ్యంగా మహిళల కోసం వాళ్ళు ప్రత్యేకంగా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళలకు స్కూలు స్థాపించడం జరిగింది అని కొనియాడారు. కార్యక్రమంలో కుమార్ రవికుమార్, నరసింహ, జంగయ్య, నరసింహ, భూషణ్ భగత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సన్నబియ్యం ఒక వరం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలకు అందిస్తోన్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ఒక వరం లాంటిదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో భాగంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో కందాడ మాణిక్యం ఇంటిలో వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే యాదయ్య పంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ… నిరుపేదల కడుపు నింపడంతో పాటు వారి కళ్ళల్లో వెలుగు నింపాలన సంకల్పంతోనే ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి అంకులర్పన చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేస్తామన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్న గారి లక్ష్మారెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మిర్జగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు సుశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్య సంరక్షణలో రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర

**-ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు నిర్వహించిన డాక్టర్ మంజుల అనగాని**



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) : మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. భారత దేశానికి గర్వకారణంగా, పద్మశ్రీ అవార్డు పొందిన డాక్టర్ మంజుల అనగాని, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ గైనకాలజిస్ట్, హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, కేర్ వత్సల్య, బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ లోని ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్స్టిట్యూట్ లో హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ఉపయోగించి ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు చేశారు. ఇది మహిళల ఆరోగ్య సంరక్షణ శస్త్రచికిత్సల్లో ఒక పెద్ద మార్పు. గతంలో సంప్రదాయ పద్ధతులతో జరిగే ఆపరేషన్లు ఇప్పుడు రోబోటిక్ సాంకేతికతతో ఎక్కువ ఖచ్చితత, భద్రత, తక్కువ సమస్యలతో జరుగుతున్నాయి. ఈ విధానం ముఖ్యంగా తీవ్రమైన ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్ మరియు క్యాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంది. హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సలు అధిక స్పష్టతతో, తక్కువ రక్త నష్టంతో, రోగికి తక్కువ నొప్పి కలిగే విధంగా చేయవచ్చు. డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ స్త్రీరోగ శస్త్రచికిత్స భవిష్యత్తు సాంకేతికత ఆధారంగా ఉంటుంది. మెడ్ట్రానిక్ కంపెనీ తయారు చేసిన హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ సహాయంతో సంక్లిష్ట శస్త్రచికిత్సలు సులభంగా, ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోంది. ఇది రోగులకు తక్కువ నొప్పి, వేగంగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. ఇది ఆధునిక వైద్యానికి సూచించే దిశ అన్నారు. కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ జోన్ సీఓఓ బిజు నాయర్, మాట్లాడుతూ రోబోటిక్ శస్త్రచికిత్సలను వినియోగించడం మేము తీసుకుంటున్న ఆధునిక దిశలో ఉన్న ప్రగతి. డాక్టర్ అనగాని లాంటి నిపుణుల నేతృత్వంలో మేము రోగ ఫలితాలను మెరుగుపరుస్తూ శస్త్రచికిత్స రంగ భవిష్యత్తును మారుస్తున్నాం అన్నారు. డాక్టర్ అనగాని చేసిన ఈ వినూత్న ప్రయత్నం భారత వైద్య సాంకేతికతను ముందుకు తీసుకెళ్తోంది. రాబోయే రోజుల్లో రోబోటిక్ శస్త్రచికిత్స మరింత విస్తరించనుంది. ఈ మార్పులో కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ ముందుంటూ, దేశాన్ని ప్రపంచ వైద్య రంగంలో గర్వించదగిన స్థాయికి తీసుకెళ్తోందన్నారు.

## జై శ్రీ రామ్ అనే వినాదాలతో మారు మ్రోగిన మొయినాబాద్

**హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ర్యాలీ పాల్గొన్న హిందూ బంధుమిత్రులు**

**ర్యాలీలో పాల్గొన్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి**

**చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్**

**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొయినాబాద్ పోలీస్ శాఖ భారీ బందోబస్తు**



మొయినాబాద్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి): మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రం లోని చిలుకూరు బాలాజీ ఆలయం నుండి మొయినాబాద్ హనుమాన్ టెంపుల్ వరకు ర్యాలీని శనివారం బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో హనుమాన్ విగ్రహాన్ని అలంకరించి. బజరంగ్ దళ్ , విశ్వహిందూ పరిషత్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని రామ్ రామ్ జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు వెళ్లారు. ముందుగా చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హనుమాన్ ర్యాలీని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సి.ఎస్ రంగరాజన్ ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో యువకులు ప్రత్యేకంగా కాషాయ తలపాగ ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నృత్యాలు చేస్తూ ర్యాలీని మొయినాబాద్ మున్సిపాలిటీ లోని హనుమాన్ దేవాలయం వరకు కొనసాగించారు. అక్కడ వేద బ్రాహ్మణులు ఏర్పాటుచేసిన హనుమాన్ చాలీసాను చదివి వినిపించారు. అనంతరం బజరంగ్ దళ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున టపాసులు పేలుస్తూ నృత్యాలు చేస్తూ ఈ ర్యాలీని కొనసాగించారు. ఈ ర్యాలీలో ఆధ్యాత్మిక వేత్త శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి, చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్, బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొయినాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కోహెడలో విద్యార్థులకు పోటీలు

**-సామాజిక సంక్షేమానికి అంబేద్కర్ ఆశయాలను ఆచరణలోకి తేవాలని పిలుపునిచ్చిన డా. వెల్పుల శంకర్**



**కోహెడ, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు ఎన్టీఆర్ కాలనీలోని బీసీ కాలనీ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రపటాల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను సామాజిక కార్యకర్త డాక్టర్ వెల్పుల శంకర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. శంకర్, వీధి దీపాల కింద చదివిన అంబేద్కర్, ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని రచించి భారత దేశానికి గర్వకారణంగా నిలిచారు. కుల, మతాలకు అతీతంగా సమాజంలోని ప్రతి వర్గానికి సమానత్వం కల్పించాలన్న అతని లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం ఎంతో హర్షకరం అని తెలిపారు. అలుపెరుగని పోరాటం,అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం శ్రమించిన అంబేద్కర్ ఆశయాలను నేటి తరాలు గుర్తించి, ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ. వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎస్. ప్రభాకర్ రెడ్డి, డి. నారాయణ, జి. శ్రీనివాస్, ఎస్. గీత, పైసా మమత, నాయకులు బొనగిరి బాల తిరుపతి, శనిగరం రమేష్, రాచూరి మల్లేశం, జాలిగం అజయ్, కల్లికోట రాహుల్, ఎండి. ఒవేజ్, స్థానిక కళాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సి.ఎం.ఆర్ లెగసీ ఆఫ్ జ్యువలరీ వెబ్ సైట్ క్యారెట్ కాయిన్ ప్రారంభం...

**సోమాజిగూడ,ఏప్రిల్12(ప్రజాజ్యోతి) :** ఎన్నో సంవత్సరాలుగా సాంప్రదాయమైనా, ఆధునిక పద్ధతిలో నాణ్యమైన, నమ్మకం తో కూడిన బంగారు ఆభరణాలను తయారుచేస్తూ ప్రజల ఆధారాభిమానాలతో విశేష సేవాలందిస్తున్న సి.ఎం.ఆర్ లెగసీ వారు ఇప్పుడు నూతనంగా సిఎంఆర్ జ్యువలరీ వెబ్ సైట్ క్యారెట్ కాయిన్ అనే ను ప్రముఖ సింగర్ సునీత, యాంకర్ సుమ గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్లాకా సత్యనారాయణ (సిఎండి), సునీతా కుమారి అల్లాకా (మేనేజింగ్ డైరెక్టర్), అల్లాకా గనేశ్వర్ (మేనేజింగ్ డైరెక్టర్) అల్లాకా రోహన్ (మేనేజింగ్ డైరెక్టర్) పాల్గొన్నారు. వెబ్ సైట్ లో 10,000 కంటే ఎక్కువ డిజైన్స్ తో కూడిన సంప్రదాయ అధునాతన ఆభరణాలు అందుబాటులో ఉంటాయని, ముఖ్యంగా ఆభరణాలను అభిమానించే అమెరికా , లండన్ , ఆస్ట్రేలియా ఇంకా ప్రపంచ దేశాలలో ఉండే %చీ=×% కస్టమర్ ల కోసం ఈ వెబ్ సైట్ ను అందుబాటులో కి తీసుకొచ్చినట్టు చెప్పారు.. ఇక పై నాణ్యమైన నమ్మకమైన బంగారు ఆభరణాలను ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆన్ లైన్ లో షాపింగ్ చెయ్యొచ్చు. ఈ ఆవిష్కరణలో సింగర్ సునీత, యాంకర్ సుమ గారు "క్యారెట్ కాయిన్"ని పరిచయం చేశారు.

## కందవాడలో ఘనంగా హనుమాన్ శోభయాత్ర



**చేవెళ్ల ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కందవాడ వార్డులో హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆంజనేయస్వామి ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వీధులలో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో గ్రామం మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోటో లోని వ్యక్తి కనబడటం లేదు



**రాయికోడ్ ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామానికి చెందిన గొల్ల అంజయ్య (62)తండ్రి అడివయ్య అనే వ్యక్తి మార్చి 16వ తేదీ నాడు ఇంటి నుండి వెళ్లిపోయాడు. మెరూన్ కలర్ ఫుల్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. చామన రంగుల ఐదున్నర ఫీట్లు కలదు. ఫోటోలోని వ్యక్తి కనిపించినచో ఈ క్రింది ఫోన్ నంబర్లకు 8712656770, 8712656732 కాల్ చేసి సమాచారం ఇవ్వగలరు.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ గారు



**షాబాద్ ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి) :** షాబాద్ మండలం మాచన్ పల్లి గ్రామ ప్రజల మేరకు పిల్లల చదువుల రీత్యా , వ్యవసాయ రైతుల నిమిత్తం కొరకు బస్సు సౌకర్యం కల్పించాలని భీమ్ భరత్ గారిని కలువగా వారు ఈ రోజు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని మినిస్టర్ క్వార్టర్స్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి బస్సు సౌకర్యం రాజేంద్ర నగర్ డిపో %శీ% మాచాన్ పల్లి మరియు షాద్ నగర్ డిపో %శీ% మాచన్ పల్లి వరకు ఆయా రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు.. లినవాబ్ పేట మండలం ముఖరక్ పూర్ గ్రామంలో కూడా బస్సు సౌకర్యం శంకర్ పల్లి %శీ% ముబారక్ పూర్ వరకు బస్సు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్ పేట మండలం అధ్యక్షులు వెంకటయ్య, మండల సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని, సర్దార్ నగర్ గ్రామ అధ్యక్షుడు కళాల్ లక్ష్మణ్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ యువ నాయకుడు మహేష్,మిరియాల రమేష్ మాజీ సర్పంచ్ సత్తయ్య కోళ్ల యాదయ్య కోళ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాస పథకానికి గడువు పెంచాలి

**యాచారం, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి):** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే వెబ్ సైట్ గత రెండ్రోజుల నుంచి పని చేయడం లేదని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. దరఖాస్తు ప్రక్రియలో దరఖాస్తుదారులు పలు సాంకేతిక ఇబ్బందుల్ని ఎదుర్కోక తప్పడం లేదు. నిరుద్యోగ యువత మీ సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ వెబ్సైట్ తెరుచుకోకపోవడంతో దరఖాస్తుదారులు వెనుదిరుగుతున్నారు. మరోవైపు ఆదాయ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుందామని వెళ్లిన సైట్ పని చేయక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెల 14 న దరఖాస్తు గడువు ముగుస్తుండడంతో దరఖాస్తు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 14 వరకు గడువు పొడిగించినప్పటికీ సెలవు దినాలు ఎక్కువగా ఉండడంతో దరఖాస్తులు చేసుకునేందుకు సమయం సరిపోలేదని స్థానిక నిరుద్యోగ యువత పేర్కొంది. దరఖాస్తు ప్రక్రియ చివరలో నున్న తరుణంలో సర్వర్ మొరాయించడంతో ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు మీ సేవ కేంద్రాల వద్ద తరచూ సర్వర్ లోపాలతో దరఖాస్తు ప్రక్రియ నత్త నడకన సాగుతోంది. తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందుల దృష్ట్యా రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేలా ఈ నెల 14 వరకు ఉన్న గడువును పొడిగించాలని పలువురు నిరుద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.

## ఉచిత సేవలు విద్యార్థులకు ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాల శ్రీనివాస్.

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం 12 5 2025( ప్రజా జ్యోతి) చిన్నంబావి మండలంలోని ప్రభుత్వ ప్రవేట్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఆన్లైన్ సేవలు అందించనున్నట్లు మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాల శ్రీనివాస్ తెలిపారు. ఉన్నత విద్య కోసం పాలీసెట్ .అగ్రిసెట్ .టి ఎస్ ఆర్ జె సి. బిసి రెసిడెన్షియల్. ఎస్సీ రెసిడెన్షియల్. ఐటిఐ. ప్రభుత్వ జూనియర్ కళాశాల అడ్మిషన్స్ మరియు రెవెన్యూ సేవల కు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలకు దరఖాస్తులకు ఎలాంటి చార్జీలు లేకుండా ఉచితంగా ఆన్లైన్ సేవలు చేయబడతాయని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ ద్వారా మండల పరిధిలో పదో తరగతిలో ప్రథమ .ద్వితీయ. తృతీయ .ర్యాంకులు సాధించిన వందల మంది విద్యార్థులకు ఆన్లైన్ సేవలు గత పది సంవత్సరాల నుండి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు .ఈ సంవత్సరం ర్యాంకులతో ఎలాంటి సంబంధం లేకుండా ఉచిత ఆన్లైన్ సేవలు 10వ తరగతి విద్యార్థులకు అందిస్తానని హామీ ఇచ్చారు . ఇట్టి విద్య అవకాశాన్ని చిన్నంబావి మండల పదవ తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .